నేటి దినపత్రిక
సూర్య
ఉత్తరాంధ్ర
www.suryaa.com
గురువారం
6-6-2024
పేజీలు 5
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



ఏపీ ఫైబర్ నెట్‌కు మహర్దశ

-టీడీపీ అధికారంలోకి రావడంతో మంచి రోజులు -గతంలో అభివృద్ధి చేసిన నారా లోకేష్ - వైసీపీ అధికారంలోకొచ్చాక అనేక విమర్శలు -ఏపీ ఫైబర్ నెట్‌లో జగన్ చిత్రాన్ని పీకేసిన అధికారులు -ఆన్‌లైన్‌లో చంద్రబాబు చిత్రాలు వైరల్

సూర్య ఉత్తరాంధ్ర ప్రధాన ప్రతినిధి

టీవీ, ఇంటర్‌నెట్, టెలిఫోన్ కనెక్షన్లను గ్రామీణ ప్రాంతాల్లోనూ అతి తక్కువ ధరకే అందించాలనే సదుద్దేశ్యంతో ఏర్పాటైన ఏపీ ఫైబర్ నెట్‌కు మంచి రోజులు రానున్నాయి. రాష్ట్రంలో పరిస్థితులు వేగంగా మారిపోతున్నాయి. సీఎం జగన్ అధ:పాతాళానికి వెళ్లిపోవడం, ఏపీలో కూటమి పార్టీలు విజయం సాధించడం తెలిసిందే. దీంతో ప్రమాణ స్వీకారం చేయకుండానే టీడీపీ అధినేత చంద్రబాబుకు అధికార యంత్రాంగం సాగిలపడుతోంది. ఆన్‌లైన్‌లో ఇప్పటికే అనేక చోట్ల జగన్ ఫొటో తీసేసి చంద్రబాబు ఫొటు మిగతా 2లో



రైళ్లలో ప్లాస్టిక్ వాడకం వదిలేయాలి..!

వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: మానవాళి భవిష్యత్తుకు అవసరమైన సహజ వనరులను పరిరక్షించి సంరక్షించడమనేది అత్యవసరమని వాల్తేర్ డీఆర్ఎం సౌరభ్ ప్రసాద్ అన్నారు. ఇకార్వో ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా రైల్వే స్టేషన్ ప్రాంగణంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా రైళ్లలోని ప్రయాణీకులకు గుడ్డ సంచులను అందించి ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పిలుపునిచ్చారు. పర్యావరణం దినోత్సవం సందర్భంగా ఈ సంవత్సరం పాటించేందుకు భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, కరువు స్థితిస్థాపకత అనే థీమ్‌తో ప్రపంచవ్యాప్తంగా ఉన్న సంఘాలు భూ గ్రహం యొక్క సున్నితమైన పర్యావరణ వ్యవస్థలను సంరక్షించడానికి చురుకైన చర్యలు తీసుకోవాలని కోరాయన్నారు. అవగాహన ర్యాలీ అనంతరం స్టేషన్‌లో పర్యావరణ పరిరక్షణపై ఏర్పాటు చేసిన సభకు హాజరైన వారందరితో డీఆర్ఎం ప్రతిజ్ఞ చేయించారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడకాన్ని ఆపడానికి క్లాత్ బ్యాగ్‌లను తీసుకెళ్లేలా ప్రయాణీకులను ప్రోత్సహించాలని కోరారు. ఈస్ట్ కోస్ట్ రైల్వే ఉమెన్స్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ (ఇకార్వో) అధ్యక్షురాలు మంజుశ్రీ ప్రసాద్ అంకితభావంతో కూడిన ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ బృందం రైల్వే కాలనీలు, స్టేషన్ ఏరియాలు, పార్కులు మరియు అంతటా వివిధ రకాల చెట్లను నాటేందుకు ప్రశంసనీయమైన నిర్ణయం తీసుకున్నారని కొనియాడారు. ఈ చొరవ మన సహజ వారసత్వాన్ని కాపాడుకోవడంలో సమిష్టి బాధ్యతకు ప్రేరణగా ఉపయోగపడుతుందన్నారు.

కూటమి ప్రభంజనంలో కుదేలైన ఫ్యాన్

- అన్ని స్థానాల్లో వైసిపి ఘోర పరాజయం
- ఎంపీ, పదికి పది స్థానాల్లో కూటమి అభ్యర్థుల గెలుపు

శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్లో జరిగిన సార్వత్రిక ఎన్నికలలోతెలుగుదేశం, బిజెపి, జనసేన కూటమి శ్రీకాకుళం జిల్లాను క్లీన్ స్వీప్ చేసింది. ఉమ్మడి జిల్లాలో 10 స్థానాలలో గెలుపొంది. ప్రభంజనాన్ని సృష్టించింది. శ్రీకాకుళం పార్లమెంటు స్థానంలో మూడోసారి హ్యాట్రిక్ విజయ నమోదు చేస్తున్న కింజరాపు రామ్మోహన్ నాయుడు రెండు లక్షల మెజారిటీ వైపు దూసుకెళ్తున్నారు. ఇచ్ఛాపురం బెందాళం అశోక్ 37,623 , పలాస గౌతు శిరీష మెజారిటీ 39283, టెక్కలి కింజరాపు అచ్చం నాయుడు మెజారిటీ 34,435 , నరసన్నపేట బగ్గు రమణమూర్తి, మెజారిటీ 29,371, పాతపట్నం మామిడి గోవిందరావు మెజారిటీ 24,774 , పాలకొండ నిమ్మక జయకృష్ణ (జనసేన) ఆమదాలవలస కూన రవికుమార్ మెజారిటీ 33,183 , శ్రీకాకుళం గొండు శంకర్, ఎచ్చర్ల(బిజెపి) నడికుదిటి ఈశ్వరరావు మెజారిటీ 28,247 , రాజం కొండ్రు మురళీమోహన్ మెజారిటీ 20,722, ఉమ్మడి శ్రీకాకుళం జిల్లాలో ఎన్నికలలో గెలుపొందారు. జన సునామీలో వైసీపీ ఫ్యాన్ కొట్టుకుపోయింది. వైసిపిపై జన ఆక్రోశం ఊహించని రీతిలో వెలువడింది. ప్రజా కంటక పాలనకు చరమగీతం పాడేందుకు ప్రజలు ఎంత ఆత్రుతతో ఎదురు చూశారో ఈ ఫలితాలే నిదర్శనం సంక్షేమమే తనను నిలబడుతుందని అనుకున్న వైసిపి కలలు కళ్లలు గానే మారాయి. కూటమి ప్రభంజనంలో వైసీపీ నావా మునిగిపోయింది. కనీ వినని ప్రభంజనం నమోదు చేసింది. అత్యధికమైన మెజారిటీలకు ప్రభంజనాన్ని సృష్టించిన కూటమి ప్రజలు మన్ననలు పొందేందుకు ఎలా ప్రయత్నిస్తారో వేచి చూడాలి. విసిగిపోయిన ఉద్యోగులు, ఉద్యోగాలు లేక ఏమి చేయాలో పాలు మిగతా 2లో

వసతి గృహంలో
రూ.38 లక్షలతో ఆధునిక వసతులు

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: విశాఖపట్టణం జిల్లాలోని ప్రభుత్వ వసతి గృహాల్లో మెరుగైన మౌలిక సదుపాయాలను కల్పించాలనే సంకల్పంతో జిల్లా యంత్రాంగం చేపట్టిన విద్యా వసతి వికాసంలో భాగంగా పలు వసతి గృహాల్లో ఆధునిక వసతులు కల్పించిన సంగతి తెలిసిందే. దానిలో భాగంగా స్థానిక ఎం.వి.పి. కాలనీ పరిధిలోని ఎస్సీ సంక్షేమ బాలురు వసతి గృహంలో సీఎస్సార్ నిధులు రూ.38 లక్షలు వెచ్చించి తాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు, మరుగుదొడ్లు నిర్మించారు. పెయింటింగ్స్ వేయించారు. ఇతర మరమ్మతులు చేపట్టారు. సుమారు 100 మంది విద్యార్థులు ఉంటున్న వసతి గృహంలో జిల్లా కలెక్టర్ చొరవతో ఆధునిక వసతులు కల్పించారు. విద్యా సంవత్సరం మొదలవుతున్న నేపథ్యంలో వసతి గృహమును బుధవారం జిల్లా కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ఉపయోగంలోకి తీసుకురావడం జరిగింది.

జగన్ మంచి చేస్తే ఓటేసేవారు..!

- ఆయన చేసింది నచ్చకే సాగనంపారు
- త్వరలోనే అందరి సంగతి తేలుస్తా
- జనసేన నేత పీతల మూర్తి యాదవ్ కామెంట్స్

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: 'మీ బిడ్డ మంచి చేస్తే ఓటు వెయ్యండి అంటూ సీఎంగా జగన్ సిద్ధం సభల్లో గొప్పగా చెప్పేవారని అయితే...మీరు మంచి చెయ్యలేదు అని రాష్ట్ర ప్రజలు డిసైడ్ చేసేసి...అందుకే ప్రతి పక్షంలో కూడా గౌరవంగా కూర్చోడానికి అనర్హుడు అని తేల్చేశారని మిగతా 2లో

'ఉత్తర' దోషం వదిలింది

- ఒకప్పుడు ఇక్కడి ఎమ్మెల్యేలకు రాజకీయ భవిష్యత్ శూన్యం
- ప్రాతినిధ్యం వహించిన వారు వన్‌టైమర్స్‌గా మిగిలారు
- 2024 ఎన్నికలు ఆ దోషాన్ని వదిలించింది

సూర్య ప్రధాన ప్రతినిధి-విశాఖపట్నం

విశాఖ ఉత్తర నియోజకవర్గం అంటే రాజకీయ నాయకులు భయపడిపోయేవారు. ఏపార్టీ అధిష్టానం అయినా ఉత్తర నియోజకవర్గం సీటును అభ్యర్థులకు కేటాయిస్తే తీసుకోవడానికి తటపటాయించేవారు. దీనికి కారణం ఇక్కడ నుంచి ప్రాతినిధ్యం వహించిన వారు ఏపార్టీ వారైనా తరువాత కాలంలో వారి రాజకీయ భవిష్యత్ శూన్యంగా మిగిలేది. అంతేగాకుండా మాజీలకు కనీసం పార్టీలో సముచిత స్థానం కూడా లభించిన దాఖలాలు లేవని చెప్పవచ్చు. ప్రస్తుతం విశాఖ ఉత్తర నియోజకవర్గం ఒకప్పుడు విశాఖ 2వ నియోజకవర్గంగా ఉండేది. ఇది ఏర్పడినప్పుడు కాంగ్రెస్ తరపున సూర్రెడ్డి (సూర్యనారాయణరెడ్డి) ప్రాతినిధ్యం వహించారు.అంతేగాకుండా నియోజకవర్గాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేశారని చెప్పవచ్చు. అధిష్టానం వద్ద తిరుగులేని నేతగా చలామణి అయ్యారు. అతని పదవీకాలం పూర్తి అయిన తరువాత రెండవ పర్యాయం ఆయనకు సీటు దక్కలేదు. అంతేకాదు పార్టీలోనూ ఆయన ప్రాభవం కోల్పోయారు. తరువాత కాలంలో టీడీపీ నుంచి ఎమ్మెల్యేగా పిన్నింటి వరలక్ష్మి ప్రాతినిధ్యం వహించారు. ఆమెకు కూడా రెండవ పర్యాయం ఎమ్మెల్యే టికెట్ లభించలేదు. సరికదా మిగతా 2లో

చరిత్ర సృష్టించిన వంశీకృష్ణ శ్రీనివాస్

-ఓట్ల శాతంలో ఆయనదే రికార్డు -హర్షం వ్యక్తం చేస్తున్న నేతలు

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: ఏపీలోని 175నియోజకవర్గాల్లో పోల్చి చూస్తే విశాఖ సౌత్‌లో పోల్కెన ఓట్ల శాతంల భారీ ఆధిక్యంలో ఉంది. 70.24శాతంతో రాష్ట్రంలోనే తొలి స్థానం పొంది అక్కడి జనసేన అభ్యర్థి వంశీకృష్ణ శ్రీనివాస్ రికార్డు సృష్టించినట్టయింది. ఏపీలో విశాఖ దక్షిణ నియోజకవర్గంలో పోల్కెన ఓట్లలో 70.24 శాతం ఓట్లు సాధించి వంశీ రికార్డుల మోత మోగించారు. చరిత్రలో కనీవినీ ఎరుగని రీతిలో విజయదుందుభి మోగించిన ఘనత ఆయనకే సొంతం. మొత్తం 1లక్షా 39 వేల 399ఓట్లలో 97868ఓట్లు ద్వారా 70.24శాతం ఓట్లు సాధించి వంశీ చరిత్రలో నిలిచిపోయారు. అతి తక్కువ కాలంలో దక్షిణ నియోజకవర్గ ప్రజల మన్ననలు పొంది కూడా ఆయన చరిత్ర సృష్టించారు. నియోజకవర్గంలోకి వచ్చిన కొద్దిరోజుల్లోనే వంశీ తనదైన శైలిలో సేవా దృక్పథం, నిజాయితీ పెట్టుబడిగా ప్రచారంలో ఆయన దూసుకుపోయారు.

తిరుగులేని బ్రాండ్

వంశీ అంటే ఒక తిరుగులేని బ్రాండ్‌గా తక్కువ కాలంలోనే వంశీకి ప్రజల్లో గుర్తింపు లభించింది. రాజకీయ విశ్లేషకులు సైతం ఆశ్చర్యం కలిగేలా మిగతా 2లో

అప్పగించిన బాధ్యతలను
అంకిత భావంతో నిర్వర్తించారు

- విజయవంతంగా ఎన్నికల విధులు నిర్వహించారని కితాబు
- అధికారులకు, సిబ్బందికి జిల్లా కలెక్టర్ మల్లిఖార్జున అభినందనలు

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: సార్వత్రిక ఎన్నికల ప్రక్రియలో విశాఖపట్నం జిల్లా అధికారులు, సిబ్బంది అనిర్వచనీయ పాత్ర పోషించారని, అప్పగించిన బాధ్యతల్ని అత్యంత అంకిత భావంతో నిర్వర్తించారని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున పేర్కొన్నారు. ప్రతీ ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించారని, ఎన్నికల విధులను విజయవంతంగా నిర్వహించారని ప్రశంసించారు. ఈ మేరకు బుధవారం ఓ ప్రకటన విడుదల చేశారు. నోటిఫికేషన్ వెలువడినప్పటి నుంచి ఫలితాల వెల్లడి వరకు ఎన్నో రకాల ప్రక్రియల్లో అధికారులు, సిబ్బంది భాగస్వామ్యం అయ్యారని, అవిశ్రాంత పని చేశారని పేర్కొన్నారు. జూన్ 04వ తేదీన ఓట్లు మిగతా 2లో

ఎంవివికి ఎదురు దెబ్బ

టైకూన్ జంక్షన్‌లో స్టాపర్లను తొలగించిన కూటమి నేతలు
ఆనందం వ్యక్తం చేస్తున్న స్థానికులు

డబుల్ హ్యాట్రిక్ అదృష్టవంతులం

- చంద్రబాబు సరసన చోటు దక్కడం నా అదృష్టం
- రాజకీయ రజతోత్సవ వేళ రికార్డు మెజారిటీ
- భీమిలి పార్టీ శ్రేణుల కృతజ్ఞతా సమావేశంలో గంటా శ్రీనివాసరావు

ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెంచిన
వాలంటీర్ల వ్యవస్థ నేతలు ఓటర్లను ఏమార్చారు!

- ఓటమిపై విశ్లేషించుకుంటాం
- లబ్ధిదారులు, నేతలకు మధ్య సమన్వయం కొరవడింది
- విశాఖ అభివృద్ధి కోసం 24గంటలూ అందుబాట్లో ఉంటా
- విశాఖ ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం

ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెంచిన వాలంటీర్ల వ్యవస్థ వల్లే రాష్ట్రంలో వైసీపీ ఓటమి పాలయిందని ఉత్తర నియోజకవర్గ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కెకె రాజు అభిప్రాయపడ్డారు. బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ తన అభిప్రాయాలను వెల్లడించారు. విశాఖ అభివృద్ధి కోసం పరితపించానని, ఉత్తర నియోజకవర్గంలో అనేక కార్యక్రమాలు చేపట్టానని, అందుకోసం కుటుంబాన్ని, వ్యాపారాన్ని పక్కన పెట్టాల్సి వచ్చిందని విశాఖ ఉత్తర వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కేకే రాజు అవేదన వ్యక్తం చేశారు. ఆరేళ్లగా ప్రజలకు అన్ని విధాలా సేవ చేశానని, అయినా వారి తీర్పును స్వాగతిస్తామన్నారు. వైసీపీని ప్రజలు ఏమార్చారని, కూటమి నేతలు ఓటర్లను ఏమార్చారని అభిప్రాయపడ్డారు. కూటమి నేతలు ఏపీని మరింత అభివృద్ధి పథంలోకి తీసుకు వెళ్లాలని, తన కార్యక్రమాల్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకు వెళ్లిన మీడియాకు కృతజ్ఞతలు తెలియజేశారు. మూడు పార్టీలూ కలవబట్టే ఉత్తర నియోజకవర్గంలో 2019 ఎన్నికల్లో ఆ మూడు పార్టీలకూ వేర్వేరుగా సుమారు 1.05ఓట్లు వచ్చాయని, తాజా ఎన్నికల్లోనూ సుమారు అంతే పోలయ్యాయని, వాటిని కూటమి నేతలు రాబెట్టుకోగలిగారని కేకే రాజు విశ్లేషించారు. స్వార్థం లేకుండా తాను రాజకీయాలు చేశానని, తనకు ఈ మిగతా 2లో

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో పల్లా గెలుపు

-ఏకపక్షంగానే పల్లా విజయం - పోటీ ఇవ్వలేని అమర్నాథ్
-కూటమి వైపు మొగ్గు చూపిన గాజువాక ఓటర్లు -బిజెపి జనసేన కార్యకర్తలు ఉమ్మడిగా కూటమి అభ్యర్థి పళ్ళ గెలుపునకు విశేష కృషి

గాజువాక, జూన్ 5, మేజర్‌న్యూస్: గాజువాక నియోజకవర్గం నుంచి తెలుగు దేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే, 2024 కూటమి అభ్యర్థి పల్లా శ్రీనివాసరావు అఖండ విజయం సాధించడం పట్ల గాజువాక ఓటర్లు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎన్నో ఆటుపోటులు ఎదుర్కొని విశాఖ జిల్లాలో ఉన్న టిడిపి పార్టీనీ, పార్టీ క్యాడర్ ను అసహనం కు గురికాకుండా ఎప్పటికప్పుడు సమన్వయం పరుస్తూ వైసీపీ నాయకులు పెట్టిన తప్పుడు కేసులను, బాధలను ఎదుర్కొంటూ టిడిపి పార్టీలోనే ఉంటా అందులోనే చస్తానంటూ ధైర్యంగా చెప్పగలిగి ప్రజా సేవలో నిరంతరం నిమగ్నమైన పల్లా శ్రీనివాసరావుకు గాజువాక నియోజకవర్గ ఓటర్లందరూ మద్దతుగా ఉంటూ రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గాజువాక నియోజకవర్గంలో కూటమి అభ్యర్థిగా పల్లా శ్రీనివాసరావు విజయం సాధించారు. స్టీల్ ప్లాంట్ ఉద్యమంలో పాల్గొంటూ గాజువాక నియోజకవర్గం సమస్యల పట్ల ఎప్పటికప్పుడు స్పందిస్తూ నిరంతరం ప్రజల్లో ఉంటూ వచ్చిన పల్లా ను గెలిపించడంలో గాజువాక ఓటర్లు తమ విజ్ఞతను ప్రదర్శించారు. కూటమి అభ్యర్థికి ప్రత్యర్థ వైసీపీ అభ్యర్థి గుడివాడ అమర్నాథ్ ఏ మిగతా 2లో

డబుల్ హ్యాట్రిక్ అదృష్టవంతులం

భీమునిపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: వరుసగా ఆరు ఎన్నికల్లో విజయం సాధించిన రికార్డును పార్టీ అధినేత చంద్రబాబు నాయుడుతో కలిసి పంచుకోవడం ఆనందంగా ఉందని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు చెప్పారు. చిరస్మరణీయమైన విజయాన్ని అందించిన భీమిలి నియోజకవర్గ ప్రజలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. భీమిలి టిడిపి కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన కృతజ్ఞత సభలో ఆయన మాట్లాడుతూ టిడిపిలో గోరంట్ల బుచ్చయ్య చౌదరి ఏడుసార్లు, ధూళిపాళ్ల నరేంద్ర ఆరుసార్లు గెలిచినప్పటికీ మధ్యలో ఓటమిని ఎదుర్కొన్నారని తెలిపారు. రాజకీయాల్లో రజతోత్సవ సంవత్సరమైన 2024 డబుల్ హ్యాట్రిక్ విజయంతో పాటు 92 వేలకు పైబడిన రికార్డు మెజారిటీని అందించిందని ఆనందం వ్యక్తం చేశారు. భీమిలి ప్రజలు సొంత కుటుంబ సభ్యుడి కన్నా ఎక్కువగా ఆదరించి అక్కున చేర్చుకున్నారని చెప్పారు. భీమిలిని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని, ప్రజల అంచనాలకు తగ్గట్టు అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. భారీ మెజారిటీ కోసం ఎన్నికల్లో కష్టపడిన భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాలు, మధురవాడ, సింహాచలం, ఎల్లపువాని పాలెం, నగరంలోని కొండ వాలు ప్రాంతాల నాయకులు, కార్యకర్తలను అభినందించారు. లోకల్ మేనిఫెస్టో అమలుకు కృషి చేస్తానన్నారు.

సైకిల్ కు పవర్ ఇంజన్ బూస్ట్ పవన్ కల్యాణ్

టిడిపి సైకిల్ గుర్తుకు పవర్ స్టార్ పవన్ కల్యాణ్ పవర్ ఇంజన్ బూస్ట్ తోడైందని, అందుకే ఎవరూ ఊహించని సీట్లు, మెజారిటీలను సాధించామని గంటా అన్నారు. జగన్ అరాచక పాలనను అంతమొదించాలన్న ఏకైక లక్ష్యంతో తన బలానికంటే తక్కువ సీట్లకు రాజీ పడి వంద శాతం సీట్లలో గెలిచి రికార్డు

సృష్టించారని చెప్పారు. అరాచకం, విధ్వంసంతో అనుక్షణం భయపెట్టిన జగన్మోహన్ రెడ్డికి ప్రజలు తగిన బుద్ధి చెప్పారని తెలిపారు. వన్ టైం సీఎంగా చరిత్రలో నిలిచిపోతారని ఎద్దేవా చేశారు. కార్యక్రమంలో గంటా రవితేజ, టిడిపి పార్టీ ఇంచార్జీ కోరాడ రాజబాబు, గాడు వెంకటప్పడు, డి.ఎ.వి.రాజు, గోపీ రాజు, జనసేన నాయకుడు ఎస్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సింహాచలేశుని దర్శించుకున్న గంటా

భీమిలి ఎమ్మెల్యేగా రికార్డు మెజారిటీ సాధించిన గంటా శ్రీనివాసరావు బుధవారం సింహాచలం శ్రీ నృసింహస్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ముందుగా ఆలయ సంప్రదాయం ప్రకారం ఆయనకు దేవస్థానం వర్గాలు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. చంద్రబాబు నాయకత్వంలో రాష్ట్రానికి పూర్వ వైభవం రావాలని కోరుకున్నారు. వేదపండితులు గంటాకు ఆశీర్వచనం చేశారు.

'ఉత్తర' దోషం వదిలింది

(మొదటి పేజీ తరువాయి)

పార్టీ పదవులు కూడా దక్కలేదు. దీంతో రాజకీయాల్లో ఆమె కరుమరుగయ్యారు. తదనంతరం కాంగ్రెస్ పార్టీ తరపున సరిపల్లి రంగరాజు ఇక్కడ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఆయన కూడా తదనంతరం జరిగిన సార్వత్రికల్లో ఆయన పార్టీ దక్కలేదు. కాంగ్రెస్ నుంచి తైనాల విజయకుమార్ ఈ నియోజకవర్గానికి ప్రాతినిధ్యం వహించారు. ఆ తరువాత 2014లో జరిగిన రాజకీయ సమీకరణాల్లో భాగంగా ఉత్తర నియోజకవర్గంలో తైనాలకు అవకాశం లభించలేదు. ఇక్కడ బీజేపీ నుంచి విష్ణుకుమార్‌రాజు పోటీ చేసి విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో విష్ణుకుమార్‌రాజు బీజేపీ తరపున పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇతనిపై టీడీపీ నుంచి గంటా శ్రీనివాసరావు గెలుపొందారు. ఇంతవరకూ ఈ నియోజకవర్గం నుంచి ఒక పర్యాయం ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహించిన నేత మరో పర్యాయం పోటీ చేసే అవకాశాలు గాని, విజయావకాశాలు గాని లభించలేదు. ఇది చరిత్ర. దీంతో వాస్తు దోష నియోజకవర్గంగా పేరుపొందింది. అయితే 2024 సార్వత్రిక ఎన్నికలు ఈ దోషాన్ని తొలగించినట్టయింది. ఉత్తర నియోజకవర్గం నుంచి 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికైన విష్ణుకుమార్‌రాజు 2024 ఎన్నికల్లో బీజేపీ తరపున పోటీ చేసి విజయం సాధించారు. అదే విధంగా 2019 టీడీపీ నుంచి ఉత్తర ఎమ్మెల్యేగా ఎన్నికైన గంటా శ్రీనివాసరావు ఈ పర్యాయం భీమిలి నుంచి టీడీపీ తరపున పోటీ చేసి భారీ మెజార్టీతో విజయం సాధించారు. దీంతో ఉత్తర నియోజకవర్గం వాస్తు దోషాన్ని 2024 ఎన్నికలు తొలగించాయని రాజకీయ విశ్లేషకులు వ్యాఖ్యానిస్తున్నారు.

జగన్ మంచి చేస్తే ఓటేసేవారు..!

(మొదటి పేజీ తరువాయి)

జనసేన నేత పీతల మూర్తి యాదవ్ ఆరోపించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ టీడీపీ కి గతంలో వచ్చిన సీట్లపై దేవుడి రాసిన స్క్రిప్ట్ ...అని జగన్ పదే పదే ఎద్దేవా చేసేవారని,... అయితే ఇప్పుడు వైసిపి పాలన లో అరాచకాలకు బలైన ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఎలా ఉందో గుర్తుంచుకోవాలని దుయ్యబట్టారు. ఒక్క ఛాన్స్ అని నమ్మి గద్దె నెక్కిస్తే కొండలు వాగులు గుంటలు భూములు కబ్జా చేసి ప్రజలను మోసం చేసినందుకు తెలుగు ప్రజలు రాసిన స్క్రిప్ట్ ఇలా ఉంటుందని గుర్తు చేశారు. సి పి ఎస్ రద్దు అని మోసం చేసి...ఉద్యోగుల 1శాతం మాకు లెక్క లేదు అని అన్న మాటలకు ఉద్యోగులు అందరూ రాసిన ఎర్ర సిరా స్క్రిప్ట్ ఇది పేర్కొన్నారు. నా ఎస్సీలు, ఎస్టీలు అంటూ ఓ డాక్టర్ సుధాకర్ ను హింసించి చంపినందుకు... కాకినాడలో డ్రైవర్ సుబ్రమన్యానీ హత్య చేసి దోర్ డెలివరీ చేసినందుకు ఆ ఎస్సీ ఎస్టీలు ఆవేదనతో ఇచ్చిన రిటర్న్ గిఫ్ట్...గా పేర్కొన్నారు. ఇక రెండోది మేమంతా సిద్ధం...రూ. 700కోట్లు ఖర్చు పెట్టి జాతీయ రహదారులు మూసేసి...చేసిన హడావిడి అంతా మేమంతా ఓడిపోవడానికి సిద్ధం అని ముందే చెప్పేశారన్నారు. అప్పుడు 151...సీట్లు, 51 శాతం ఓట్లు అని విర్ర వీగారు...ఇప్పుడు చెప్తున్న దేశ చరిత్రలో ఒక్క రాష్ట్రంలో ఏ పార్టీ కి, ఏ కూటమి కి ఎప్పుడు రానటు వంటి 94 శాతం సీట్లు..58.5 శాతం ఓట్లు... ఇప్పుడు కూటమికి వచ్చాయన్నారు. నువ్వు అవసరం లేదు అనుకున్న యాదవులకు రాష్ట్రంలో భారీ మెజారిటీ... 95వేలు మెజారిటీతో గాజువాకలో పల్లా శ్రీనివాస్‌కు, 65వేలు మెజారిటీతో దక్షిణ నియోజక వర్గంలో జనసేన అభ్యర్థి వంశీకి అత్యధిక మెజార్టీ ఇచ్చి విశాఖ ప్రజలు ఆదరించారని పేర్కొన్నారు. ఒక్క విశాఖ లో ఎంపి శ్రీ భరత్ కి 5లక్షలు పైగా మెజారిటీ...అంటే విశాఖ ప్రజలు ఎంత చీదరించుకున్నారో అర్థం చేసుకోవచ్చన్నారు. ఇదొక చారిత్రక విజయం... ఎక్కడ సజ్జలా, విజయసాయి, సుబ్బారెడ్డి,పెద్దిరెడ్డి రాష్ట్రాన్ని జలగల్ల పీడించిన సామంత రాజులు...శకం పోయిందన్నారు. ఓట్లు వేసి అందలం ఎక్కించిన ప్రజలను హింసిస్తే ఏం జరుగుతుందో ఈ ఫలితాలు చూసి తెలుసుకోవాలని సూచించారు. వైసిపి పార్టీ నీ బంగాళా ఖాతంలో కలిపేశారని, జనసేన...పోటీ చేసిన 21 అసెంబ్లీ , 2 పార్లమెంట్ స్థానాలు నూటికి నూరు శాతం గెలుచుకున్నామని ఆనందం వ్యక్తం చేశారు. జనసేనా పార్టీ నుంచి పోటీ చేసిన 21స్థానాల్లో 10స్థానాల్లో ఏభై వేల మెజరిటీ దాటామని, ఉమ్మడి విశాఖ నుంచి పోటీ చేసిన వారికి 48వేలు తక్కువ ఆధిక్యం ఎవరికీ రాలేదంటే తమకు ఆదరణ ఎలా ఉందో ఊహించుకోవచ్చన్నారు. పెందుర్తిలో పంచకర్లకు 81 వేలు, విశాఖ సౌత్ లో వంశీ కృష్ణకు 64 వేలు, అనకాపల్లిలో కొణతాలకు 66వేలు, ఎలమంచిలిలో సుందరపు విజయకుమార్ 48 వేలు మెజారిటీలతో గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

ఉమ్మడి విశాఖ లో ప్రజలను అంతా ఆదరించారు. రుషికొండ నాశనం చేసి దసపల్లా హయగ్రీవ భూములు కొట్టేసిన పాపం వైసిపి ని వదిలి పెట్టలేదని, ఏయూ లో ప్రకృతి విఘాతం చేసిన వీసీ ప్రసాద్‌రెడ్డి పై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అలాగే సిరిపురంలో క్రైస్తవ భూములు లాక్కొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసిన వారి భరతం పడతామన్నారు. త్వరలోనే రైతులకు ఇబ్బంది పెట్టే లాండ్ టైటిల్ యాక్ట్ రద్దు చేసే దిశగా అడుగులు వేస్తామని, ఉద్యోగుల కోసం మంచి చేస్తామని, ఇక సి ఎస్ గా ఉండి ఉత్తరాంధ్ర లో అసైన్డ్ భూ మాఫియా కి డాన్‌లా వ్యవహరించిన సీఎస్ జవహర్ రెడ్డి మీద విచారణ జరిపించి ఆయన బినామీలు అందరి సంగతి తెలుస్తామన్నారు.

కూటమి ప్రభంజనంలో కుదేలైన ఫ్యాన్

(మొదటి పేజీ తరువాయి)

పోనీ నిరుద్యోగులు, అధిక ధరలతో విసిగి వేసారిన సామాన్య ప్రజలు, అనేకరకాల దోపిడీలతో మోయలేని భారాన్ని చవిచూసిన మధ్యతరగతి ప్రజలు, వైసిపి ప్రభుత్వ పనితీరుతో విసిగి వేసారి సరైన సమయంలో సరైన తీర్పు కోసం వేచి చూసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం పై వీరుచుకుపడ్డారు. కనీసం ప్రతిపక్ష హోదా అయినా ఇవ్వడానికి ప్రజలకు మనస్స అంగీకరించలేదు. ప్రజల కష్టసుఖాలను తెలుసుకోలేని ముఖ్యమంత్రి మాకు అక్కర్లేదని కఠినంగా తమ నిర్ణయాన్ని తెలియజేశారు. ఒక్క ఛాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్ ఒక్కసారి తో ముగిసిపోయాడు. ప్రజలందరికీ ట్రస్టీగా వ్యవహరించవలసిన ముఖ్యమంత్రి రాచరికంలోని రాజుగా వ్యవహరించడం ప్రజలు జీర్ణించుకోలేకపోయారు. అందుకే ఇటువంటి తీర్పునిచ్చారని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం.

ఏపీ ఫైబర్ నెట్‌కు మహర్దశ

(మొదటి పేజీ తరువాయి)

పెట్టుకున్న దృశ్యాలు వైరల్ అవుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏపీ ఫైబర్ నెట్ (ఏపీ ఎస్ఎఫ్ఎల్)కు సంబంధించి కూడా మార్పులు చోటు చేసుకున్నాయి. ఏపీ ఫైబర్‌లో జగన్ హయాంలో అనేక దారుణాలు చోటు చేసుకున్నాయి. అవేవీ ప్రశ్నించలేని పరిస్థితి. దీంతో చంద్రబాబు సీఎంగా రానుండడంతో అప్పుడే ఆయన ఫొటోల్ని పెట్టి ఆన్‌లైన్‌లో వైరల్ చేస్తున్నారు.

అధికారులు మారిపోతారు

గతంలో ఏపీ ఫైబర్‌నెట్‌లో ఉన్న అధికారుల్ని తక్షణమే మార్చేసేందుకు చంద్రబాబు యోచిస్తున్నట్టు తెలిసింది. ఇప్పటికే ఏపీ ఫైబర్ నెట్‌కు రెడ్డి సామాజిక వర్గాల్ని తీసుకు వచ్చి వ్యవస్థను నాశనం చేసేశారంటూ జగన్‌పై తీవ్ర ఆరోపణలున్నాయి. జగన్‌తో సన్నిహితంగా ఉండే గౌతంరెడ్డిని ఏపీఎస్ఎఫ్ఎల్‌కు నియమించిన విమర్శలెదుర్కొన్నారు. దీంతో సుమారు 10లక్షలుండే కనెక్షన్లను ఐదు లక్షలకు తగ్గించేశారు. దీంతో చంద్రబాబు అధికారంలోకి రావడంతో ఏపీ ఫైబర్ నెట్‌కు మంచి రోజులొస్తాయని అంతా ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

నేడు రమణమూర్తి విజయోత్సవ ర్యాలీ

నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట శాసనసభ్యులుగా ఉమ్మడి కూటమి అభ్యర్థి బగ్గు రమణమూర్తి అఖండ మెజారిటీతో గెలుపొందిన సందర్భంగాతెలుగుదేశం పార్టీ శ్రేణులు విజయోత్సవరాలి నిర్వహణకు పూనుకున్నారు . దీనిలో భాగంగా గురువారం సాయంత్రం మూడు గంటలకు నరసన్నపేట పట్టణంలోని పైడితల్లి ఆలయము నుండి విజయోత్సవ ర్యాలీ ప్రారంభమై పట్టణ ప్రధాన రహదారి, పురవీధుల గుండా నరసన్నపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయానికి చేరుకుంటుంది. ఈ ర్యాలీలో తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయం

ఎమ్మెల్యే రమణమూర్తి

నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట నియోజకవర్గ అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తానని, ప్రజలందరి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడు అందిస్తానని మబగాం క్యాంప్ కార్యాలయానికి భారీగా తరలివచ్చిన నాయకులు కార్యకర్తలతో తన ఆనందాన్ని తన బాధ్యతలను, ఎన్నికల నిర్వహణలో తనతోపాటు కష్టించి పనిచేసిన వారందరికీ ధన్యవాదాలు తెలుపుతూ బుధవారం బిజీగా గడిపిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి.అభిమానుల కోలాహలం, భారీగా తరలి వచ్చిన కార్యకర్తలు, నాయకులతో మబగాం భారీ జాతరను తలపించింది. ఉమ్మడి కూటమి టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘన విజయం సాధించిన బగ్గు రమణమూర్తిని కలుసుకునేందుకు ఉదయం నుండే కోలాహాలం ప్రారంభమైంది. తమ అభిమాన నేతను కలిసి శుభాకాంక్షలు తెలియజేసేందుకు కార్యకర్తలుగా తండోపతండాలుగా తరలివచ్చారు. వచ్చిన ప్రతి ఒక్కరిని ఆలింగనం, కరాచలనం చేసుకొని పలుకరిస్తూ ఉత్సాహంగా గడిపిన శాసనసభ్యులు బగ్గు రమణమూర్తి. కార్యకర్తలు నాయకులు శాలువాలతో, పూల బొకేలు, పూలదండలతో తమ నేతను ఘనంగా సన్మానించారు. ఇంతటి ఘనవిజయాన్ని సాధించేందుకు తనకు సహకరించిన కార్యకర్తలకు నాయకులకు, నరసన్నపేట నియోజకవర్గ ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ, బాధ్యతాయుతమైనటువంటి బాధ్యతను అప్పగించిన నియోజకవర్గ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ తన సేవలు అందిస్తానని, ప్రజల ఆశలను ఆశయాలను నెరవేర్చేందుకు తన వంతు సహకారం అందిస్తానని, తనపై నమ్మకంతో ఘన విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికి తన సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, నియోజకవర్గ అభివృద్ధికి కార్యాచరణతో ముందుకు వెళ్తామని ప్రజల అభిష్టాల మేరకు అధికారాన్ని బాధ్యతాయుతంగా నిర్వహిస్తామని రమణమూర్తి అన్నారు.

సార్వత్రిక విద్యా పీఠం పరీక్షా కేంద్రాలను ఆకస్మిక తనిఖీ

నిర్వహణపై పలు సూచనలు చేసిన ఆర్జెడి విజయ భాస్కర్

అనకాపల్లి, జూన్ 5, మేజర్‌న్యూస్: జిల్లాలో జరుగుతున్న సార్వత్రిక విద్యా పీఠం పరీక్షా కేంద్రాలను ఆర్జెడి బి విజయ భాస్కర్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేసి పరీక్షల నిర్వహణపై పలు సూచనలు చేశారు. అనకాపల్లి జీవీఎంసీ గవరపాలెం ఉన్నత పాఠశాలను, అదేవిధంగా జివిఎంసి మెయిన్ ఉన్నత పాఠశాల సబ్బవరంలో గల ప్రభుత్వ పాఠశాలను సందర్శించి పలు సూచన చేశారు. ఇంగ్లీష్ పరీక్షకు ఎస్.ఎస్.సి 3 సెంటర్లలో మొత్తం 142 గాను 119 మంది, ఇంటర్మీడియట్ 6 సెంటర్లో మొత్తం 239 గాను 211 మంది హాజరైనారనీ జిల్లా విద్యాశాఖ అధికారిని ఎమ్. వెంకట లక్ష్మమ్మ తెలిపారు.

ఎంవివికి ఎదురు దెబ్బ

సూర్య ప్రతినిధి, విశాఖపట్నం

టైకూన్ కూడలి వద్ద 'వాస్తు' దోషం పోయినట్లే. ఏడాదికిపైగా నరకం చూస్తున్న వాహనదారులకు మోక్షం కలిగినట్టే, సిరిపురం నుంచి వీఐపీ రోడ్డుకు వెళ్లే వాహనదారులు వేమన మందిరం కూడలి, ఆశీలుమెట్ట, ఆర్టీసీ కాంప్లెక్సు వరకు రావాల్సి వచ్చేది. యూ కనీసం యూ టర్న్ కూడా తీసుకునే అవకాశం లేకుండా టైకూన్ కూడలి వద్ద పోలీసులు స్థాపర్లు, డివైడర్లు ఏర్పాటు చేయడంతో జనం నరకం చూశారు. ప్రాంతంలో ఎంపీ ఎంవీవీ నిర్మిస్తున్న కట్టడానికి వాస్తు దోషు ఉందని, అందుకే ఎదురుగా ఉన్న రోడ్డును మూసేశారని అప్పట్లో ప్రజాసంఘాలు ఆందోళన నిర్వహించాయి. ఎంవీవీ తీరుపై పెద్ద ఎత్తున ఆరోపణలు రావడంతో తాను అప్పటికే సీపీ, జీవీఎంసీకి చెప్పానని, తాసమీ అడ్డుపడబోనని ఎంవీవీ వివరణ ఇచ్చుకున్నప్పటికీ పనులు మాత్రం జరగలేదు. సరిగ్గా మంగళవారం నాటి ఎన్నికల ఫలితాల్లో కూటమి పార్టీలు విజయం సాధించాయో లేదో బుధవారమే ఆ నేతలు అక్కడకు చేరుకుని టైకూన్ జంక్షన్ వద్ద డివైడర్లు, స్టాపర్లను తొలగించారు. దీంతో వాహన దారులు ఊపిరి పీల్చుకున్నారు. వాస్తవానికి అక్కడ తక్షణమే స్థాపర్లను తొలగించి వీఐవీ రోడ్డుకు వెళ్లే వాహనదారులకు ఇక్కట్లు తొలగేలా చేయాలంటూ టీడీపీ పార్లమెంటరీ పార్టీ నేత గండి బాబ్రీ పోలీసుల్ని కోరారు. అయితే అది తమ పరిధిలో లేదని, జీవీఎంసీయే చూడాలని పోలీసులు చెప్పేశారు. దీంతో గండి బాబ్జీ

జీవీఎంసీ కమిషనరు ఫోన్ చేసి అడగ్గా తమకు కూడా సంబంధం లేదని చెప్పడంతో కూటమి నేతలు స్వచ్ఛందంగా ముందుకు కదలారు. జనసేన కార్పొరేటర్ మూర్తి యాదవ్, ఏపీ టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ప్రణవ్ గోపాల్‌తో కలిసి గండి బాబ్జి, కూటమి నేతలు జంక్షన్‌లోని స్టాపర్లు, డివైడర్లను తొలగించారు. ప్రొక్లైయినర్ సాయంతో స్టాపర్లను తొలగించామని, అధికారులు స్పందించక పోతే తామే మొత్తం పనులు పూర్తిచేస్తామని నేతలు స్పష్టం చేశారు. బుధవారం నేతలు చేపట్టిన పనులను స్థానికులు అభినందించారు.

స్టాపర్లు తొలగించాల్సిందే : హ్యూమన్ రైట్స్, దళిత సంఘాల ధర్నా

సిరిపురం, టైకున్ జంక్షన్ వద్ద స్ట్రాపర్స్ ను తొలగించాలని స్థానిక హ్యూమన్ రైట్స్, దళిత సంఘాల నేతలు బుధవారం ధర్నాకు దిగారు. వారంతా స్టాపర్స్ తొలగింపుకు ప్రయత్నించగా అక్కడ ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు రంగ ప్రవేశం చేసి జీవీఎంసీ వారి చేత స్ట్రాపర్లు తొలగించేలా చర్యలు తీసుకునేలా చేయాలని సూచన చేయడంతో పరిస్థితి సద్దుమనిగింది. సిరిపురంలోని సీబీసీఎన్సీ స్థలంలో మాజీ ఎంపీ ఎంవీవీ సత్యనారాయణ భారీ ఎత్తున బహుళ అంతస్తుల నిర్మాణం చేపడుతున్న విషయం తెలిసిందే. అయితే ఈ భవనానికి రోడ్డు పోటు ఉందని టైకున్ హెరిటల్ జంక్షన్ వద్ద గల మలుపును స్టాపర్స్ ను పెట్టి మూసి వేసిన సంగతి విధితమే. గతంలో దీన్ని తొలగించాలని జనసేన పార్టీ నాయకులు నాదెండ్ల మనోహర్, జనసైనికులతో ఆందోళన చేసిన విషయం తెలిసిందే. అయినప్పటికీ దీనిని జీవీఎంసీ సిబ్బంది తొలగించలేదు. ఈ నేపథ్యంలో వైసీపీ ప్రభుత్వం పోయి, కూటమి అధికారంలోకి రావడంతో బుధవారం మధ్యాహ్నం ఇండియన్ సొసైటీ ఆఫ్ హ్యూమన్ రైట్స్, దళిత రాజ్యాధికారి వేదిక సంఘాల నేతలు టైకున్ జంక్షన్ వద్ద గల స్టాపర్స్ ను తొలగిస్తూ ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా హ్యూమన్ రైట్స్ ప్రతినిధి అనిత మాట్లాడుతూ నగరంలోనే విఐపి రోడ్డు అతి ముఖ్యమైనదని, మాజీ ఎంపీ తన వ్యాపారం కోసం రోడ్డు పోటు ఉందని స్టాపర్స్ ను పెట్టారని మండిపడ్డారు. దీనివలన ఆర్టీసీ కాంప్లెక్స్, సిరిపురం, మద్దిలపాలెం తదితర ప్రాంతాలకు వెళ్లే వాహన చోదకులు, పాదచారులు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అందుచేతనే వీటిని తొలగిస్తున్నామని ఆమె చెప్పారు. స్టాపరి ని తొలగించకపోతే ఆమరణ నిరాహార దీక్ష చేస్తామని హెచ్చరించారు. సమాచారం అందుకున్న స్థానిక పోలీసులు అక్కడికి చేరుకొని జీవీఎంసీకి ఫిర్యాదు చేసి తొలగించవచ్చని వారికి సూచించడంతో ఆందోళనకారులు వెను తిరిగారు. ఈ నేపథ్యంలో అక్కడ కొంతసేపు ట్రాఫిక్కు అంతరాయం ఏర్పడింది. ఈ ఆందోళనలో మాజీ ఎమ్మెల్యే గండి బాబి, దళిత రాజ్యాధికార వేదిక నాయకులు కారం వినయ్ ప్రకాష్, టిడిపి జనసేన నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

చరిత్ర సృష్టించిన వంశీకృష్ణ శ్రీనివాస్

(మొదటి పేజీ తరువాయి)

పోల్ మేనేజ్‌మెంట్ చేశారని విశ్లేషకులు తెలిపారు. రానున్న ఫలితాల్ని రెండు నెలల క్రిందటే అంచనా వేసి, అవే అంశాల్ని పత్రికా ముఖంగా వంశీ తెలియజేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా ఒకటే మాట వంశీ అంచనాలకు మించి విజయాన్ని సొంతం చేసుకున్నారని, ప్రజాభిమాన నేతగా ఆయన చరిత్రలో నిలిచారంటూ గుర్తు చేశారు.

ప్రజా సేవే పరమావధిగా

ఎన్నో ఒడిదుడుకులనెదుర్కొంటూ వంశీ తన రాజకీయాల్ని నమ్ముకుని ఉంటున్నారు. రాష్ట్ర చరిత్రలో రికార్డుల్లో నిలిచిన ఆయన ఈ ఎన్నికల ఫలితాల్లో గతంలో మరెవ్వరికీ సాధ్యం కానన్ని ఓట్ల మెజార్టీ సాధించి విమర్శకులకు సైతం అందని స్థాయికి వెళ్లిపోయారు.

అప్పగించిన బాధ్యతలను అంకిత భావంతో నిర్వర్తించారు

(మొదటి పేజీ తరువాయి)

లెక్కింపు ప్రక్రియలో ఉదయం నుంచే అందరూ తమ విధులను అంకితభావంతో నిర్వర్తించి నిర్ణీత సమయానికి ఫలితాలను వెల్లడించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. విశాఖ పార్లమెంట్, జిల్లా పరిధిలో అన్ని అసెంబ్లీ నియోజకవర్గాల ఆర్వోలు, వారి పరిధిలోని సిబ్బంది మంచి పనితీరు కనబరిచారని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియను, ఓట్ల లెక్కింపు ప్రక్రియను నిర్వహించారని కితాబిచ్చారు. నివేదికల తయారీలో కింది స్థాయి సిబ్బంది కూడా ఉత్సాహంగా పని చేశారని, అలాగే ఫలితాల వెల్లడి రోజున మీడియా సెంటర్ ద్వారా సంబంధిత అధికారులు, సిబ్బంది విస్తృత సేవలందించారని.. మీడియాకు అవసరమైన సమాచారం, రిపోర్టులు నిర్ణీత సమయంలో అందజేశారని పేర్కొన్నారు. జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా నిర్వహించడంలో మీడియా కూడా కీలక పాత్ర పోషించిందని ఈ ప్రకటన ద్వారా మీడియా ప్రతినిధులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రతువుకు అన్ని విధాలుగా సహకరించిన రాజకీయ పార్టీలకు, అభ్యర్థులకు, వెనకుండి నడిపించిన ఎన్నికల పరిశీలకులకు, ఎన్నో విధాలుగా సహాయ సహకారాలు అందజేసిన జిల్లా రెవెన్యూ, పోలీస్ ఉన్నతాధికారులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా ఓటర్లు అత్యంత ఉత్సాహం ప్రదర్శించి తమ ఓటు హక్కును వినియోగించుకొని వారి బాధ్యతను నిర్వర్తించారని గుర్తు చేశారు. ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి జిల్లా యంత్రాంగం పూర్తి పారదర్శక రీతిలో ఎన్నికల ప్రక్రియను నిర్వహించిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డా. ఎ. మల్లికార్జున ప్రకటనలో పేర్కొన్నారు.

రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో పల్లా గెలుపు

(మొదటి పేజీ తరువాయి)

దశలోను గట్టి పోటీ ఇవ్వలేకపోయారు. గాజువాక నియోజకవర్గంలో ఉన్న వైసీపీ అంతర్గత విభేదాలు పల్లా శ్రీనివాసరావు తనకు అనుకూలంగా మలుచుకొని అఖండ విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో జరిగిన తప్పిదాలను పరిశీలించి తిరిగి 2024లో ఆ తప్పిదాలను పునరావృత్తం కాకుండా జాగ్రత్తతో క్యాడర్ ను,నాయకులను ఎప్పటికప్పుడు సమన్వయ పరుస్తూ విజయ తీరాలకు చేరారు. గాజువాక సమస్యల పట్ల అవగాహన ఎక్కువగా ఉన్న పల్లా శ్రీనివాసరావు పైనే గాజువాక ఓటర్లు మొగ్గు చూపారు. రాష్ట్రంలోనే గాజువాక నియోజకవర్గం అత్యధిక మెజార్టీతో మొదటి స్థానం కైవసం చేసుకోవడంతో టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. గాజువాక నియోజకవర్గంలో ఎన్నో ఆటుపోట్లు ఎదుర్కొంటూ విశాఖ స్టీల్ ప్లాంట్, గాజువాక నియోజకవర్గం సమస్యలు, పార్టీ కోసం తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఆమరణ నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్ర ప్రజలందరూ గాజువాక వైపు చూసే విధంగా చేసి ప్రజల గుండెల్లో నిలిచిన పల్లా శ్రీనివాసరావుకు తెలుగుదేశం అధినేత చంద్రబాబు నాయుడు మరోసారి పల్లా శ్రీనివాసరావుకు అవకాశం కల్పించడంతో ఆనాడే గాజువాక నియోజకవర్గం నుంచి అత్యధిక మెజార్టీతో గెలిచి చంద్రబాబుకు గిఫ్ట్ ఇస్తానని ప్రతిజ్ఞ చేసి కష్టపడి జనసేన బిజెపి నాయకులు పూర్తి సహకారంతో ఇచ్చిన మాట ప్రకారం గా రాష్ట్రంలోనే అత్యధిక మెజార్టీతో గెలుపొంది టిడిపి అధినేతకు బహుమానం అందజేస్తూ చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. వామపక్షా నాయకులు, ఇతరులు పరోక్షంగా పల్లా శ్రీనివాసరావుకు తమ మద్దతును ప్రకటించడంతో నల్లేరు మీద నడకలాగా విజయ దిశగా పయనించి రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో విజయాన్ని దక్కించుకున్నారు. టిడిపి జనసేన బిజెపి నాయకులు, కార్యకర్తలు పల్లా విజయానికి అహర్నాశులు కృషి చేస్తూ పల్లా విజయంలో భాగస్వాములు అయ్యారు. 2024 గాజువాక నియోజకవర్గం ఎమ్మెల్యేగా గెలుపొందిన పల్లా శ్రీనివాసరావుకు నియోజకవర్గ ప్రజలు, ఓటర్లు , టిడిపి జనసేన బిజెపి నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు.

ప్రజలకు, నాయకులకు మధ్య దూరం పెంచిన

వాలంటీర్ల వ్యవస్థ నేతలు ఓటర్లను ఏమార్చారు!

(మొదటి పేజీ తరువాయి)

నియోజకవర్గంలో ఎక్కడా ఒక్క సెంటు భూమి కూడా లేదని, ఆరోపణల్ని చాలెంజ్ చేస్తున

పర్యావరణ సమతౌల్యత ప్రతి ఒక్కరి బాధ్యత

నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి

విజయనగరం టౌన్, జూన్ 5, మేజర్‌న్యూస్: పర్యావరణ సమతౌల్యతను కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని నగరపాలక సంస్థ ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి అన్నారు. ఈరోజు ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక నెహ్రూ చిల్డ్రన్ పార్కులో మొక్కలను నాటారు. ఇంజనీరింగ్ విభాగం మరియు ప్రజారోగ్య విభాగం అధికారులు సిబ్బంది ఈ కార్యక్రమంలో పాల్గొని విరివిగా మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ప్రజారోగ్య అధికారి డాక్టర్ సాంబమూర్తి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అంతర్జాతీయంగా భూమి పునరుద్ధరణ, ఎడారీకరణ, స్థితిస్థాపన అన్న నినాదాలతో పర్యావరణాన్ని కాపాడుకునేందుకు కృషి జరుగుతుందన్నారు. పర్యావరణ సమతౌల్యత దెబ్బతిన్నట్లయితే భవిష్యత్తులో మానవాళి మనుగడే ప్రశ్నార్థకంగా మారుతుందన్న ఆందోళనను వ్యక్తం చేశారు. మానవ ప్రేరేపిత వ్యర్థపదార్థాలు, అతివినియోగం వల్ల గాలి నీరు భూమి కాలుష్యం అవుతున్నాయని అన్నారు. ఈ విషయాలలో ప్రజలందరూ అవగాహన మరింత పెంచుకోవలసిన అవసరం ఉందన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని గణనీయంగా తగ్గించుకోవాలని చెప్పారు. పరిశ్రమల వల్ల ఉత్పన్నమయ్యే కాలుష్యం వల్ల వాతావరణం దెబ్బతింటుందన్నారు. అందువల్ల ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణకు మేదోమదనం జరుగుతోందన్నారు. తమ వంతు ప్రయత్నంగా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాల్సిన అవసరం ఉందన్నారు. విరివిగా మొక్కలు నాటాలని అన్నారు. మొక్కలను నాటడంతో పాటు వాటి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఈఈ కె శ్రీనివాసరావు, ఉద్యాన శాఖ అధికారిణి ఉమా భరణి, ప్రజారోగ్య పర్యవేక్షకులు, సిబ్బంది పాల్గొన్నారు.

బేబీ నాయనకు అభినందన వెల్లువ



బొబ్బిలి, జూన్ 5, మేజర్‌న్యూస్: బొబ్బిలి అసెంబ్లీ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా సుమారు 43 వేల మెజార్టీతో విజయం సాధించిన ఆర్ వి ఎస్ కే కే రంగారావు (బేబీ నాయన) కు అభిమానులు అభినందన వెల్లులతో గణ సత్కారాలు చేశారు బుధవారం బొబ్బిలి కోటలో ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఎన్నారై రెడ్డి వెంకటలక్ష్మి ప్రసాద్ మరో ఎన్నారై ఆర్ కె నాయుడు బొబ్బిలి కోటకు వెళ్లి బేబీ నాయనా ను మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మణాయుడును గజమాలతో సన్మానించారు. బేబీ నాయన గెలుపు చారిత్రాతిక విజయమని బొబ్బిలి నియోజకవర్గ అభివృద్ధికి శుభ సూచకమని కొనియాడారు.అలాగే విశ్రాంతి ఉద్యోగులు కూడా బేబీ నాయన ను కలిసి అభినందనలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేద్దాం

బొబ్బిలి డిఎస్పీ శ్రీనివాసరావు

బొబ్బిలి, జూన్ 5, మేజర్‌న్యూస్: మొక్కలు నాటి వాటిని చెట్లుగా పెంచి పర్యావరణ పరిరక్షణకు ప్రతిఒక్కరు కృషి చేయాలని బొబ్బిలి డి ఎస్ పి శ్రీనివాసరావు పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ దినోత్సవ సందర్భంగా బొబ్బిలి రోటరీ క్లబ్ అధ్యక్షులు జె సి రాజు ఆధ్వర్యంలో మొక్కలు పంపిణీ మరియు నాటే కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా రోటరీ ప్రతినిధులు జె సి రాజు, శ్రీనివాసన్, శ్రీహరీలు పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం కావాలని కోరుతూ మొక్కను అందించి సిబ్బందికి మొక్కలు పంపిణీ చేశారు. రోటరీ అధ్యక్షులు జె సి రాజు మాట్లాడుతూ అంతర్జాతీయ రోటరీ సంస్థ పర్యావరణ పరిరక్షణకు అధిక ప్రాధాన్యత నిస్తున్నదని ప్రతిఒక్కరు మొక్కలు నాటి సంరక్షించాలని పిలుపు నిచ్చారు.మానవ మనుగడ పర్యావరణం పై ఆధారపడి వున్నదని దాని పరిరక్షణకు జాగర్తలు తీసుకోకపోతే భూమి పై ఉన్న జీవకోటి తీవ్రమైన రకరకాల అంతుబట్టను సమస్యలను ఎదుర్కొంతుందని అన్నారు.అనంతరంఎన్ ఆర్ ఐ హాస్పిటల్ పార్కింగ్ ఆవరణంలో మొక్కలు నాటారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బందిహాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్రాన్ని బాగుచేయడం, ప్రజలకు

మేలు చేయడంపైనే దృష్టి పెట్టాలి

- అక్రమ కేసులు పెట్టిన వారిని, భూములు దోపిడీ చేసిన వారిని విడిచిపెట్టం
- మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

నర్సీపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: రాష్ట్రాన్ని బాగు చేసుకోవడం, రాష్ట్ర ప్రజలకు మేలు చేయడంపైనే దృష్టి కేంద్రీకరించాలని రాష్ట్రంలోని కార్యకర్తలకు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు పిలుపునిచ్చారు. భారీ మెజారిటీతో ఎన్నికలలో విజయం సాధించిన ఆయన మంగళవారం రాత్రి నర్సీపట్నంలోని ఆయన స్వగృ హంలో మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలు స్పష్టమైన మంచి తీర్పునిచ్చారని, ఆ తీర్పును మనం గౌరవించాలన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఎంతోమంది కార్యకర్తలను హింసించారని, కొంతమందిని చంపేశారని, ఎస్సీ ఎస్టీ బీసీ అని చూడకుండా అనేక మందిపై కేసులు పెట్టారన్నారు. అటువంటి పాలన నుండి విముక్తి లభించి నందుకు కార్యకర్తలు ఎంతో ఉత్సాహంగా ఉన్నారన్నారు. ఎవరైతే కార్యకర్తలపై అన్యాయంగా కేసులు పెట్టారో, ఎవరైతే హింసించారో వారందరినీ చట్టపరంగా ఎదుర్కొంటామన్నారు. ప్రభుత్వ భూములను దోపిడీ చేసిన వారిని ఎంత పెద్ద వారైనా విడిచిపెట్టేది లేదన్నారు. విశాఖలో భూముల కుంభకోణంపై జ్యూడిషి యల్ ఎంక్వయిరీ వేసి వాళ్లందరిపై చర్యలు తీసుకుంటామన్నారు. ఆరవ తేదీ వరకు ఎన్నికల కోడ్ ఉన్నందున ఎక్కడా విజయోత్సవ ర్యాలీలు చేయవద్ద ని, బాణాసంచా కాల్చవద్దని కార్యకర్తలకు సూచించారు. గెలిచిన సంతోషంలో మనం ఉన్నామని, ఆ సంతోషాన్ని భగ్నం చేయడానికి ప్రయత్నిస్తున్నారని, ఎక్కడా ఆవేశా నికి లోను కావద్దని కార్యకర్తలకు హితవు పలికారు . ప్రజలు మనకు మంచి అవకాశం ఇచ్చారని, చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసేవరకు సహనంతో ఉండాలని ఆయన పిలుపునిచ్చారు. తప్పు చేసిన వాడిని దేవుడు తప్పకుండా శిక్షిస్తాడని, అందుకే ప్రతిపక్ష హోదా కూడా వైఎస్ఆర్ సీపీకి దక్కలేదన్నారు. చంద్రబాబు నాయుడును అవమానించి, హింస పెట్టిన ఉసురు తగిలిందన్నారు. సర్వనాశనం అయిపోయిన రాష్ట్రాన్ని బాగు చేయడం, ప్రజలకు అండగా ఉండడం, ప్రజలకు చేయడంపైనే మన దృష్టి కేంద్రీకరించాలన్నారు.

నగరంలో కూటమి విజయ సంబరాలు

- పలు చోట్ల అన్నధాన కార్యక్రమాలు
- టిడిపి కార్యకర్త తాలాబత్తుల.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బారీ వితరణ

శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం నగరంలో అన్ని స్థానాలు కైవసం చేసుకుని విజయదంకా మ్రోగించిన కూటమి ప్రభుత్వానికి శుభాకాంక్షల వెల్లువల తాకిడితో టీడీపీ కార్యాలయాలు, అభ్యర్థుల ఇంటి వద్ద జన సంచారంతో ఎక్కడ చూసినా టీడీపీ జెండా రెపరెప లాడుతూ కనిపిస్తున్నాయి. కార్యకర్తలు భిన్నంగా గెలుపు సంబరాలను చేసుకుంటున్నారు. ఆంధ్రప్రదేశ్ శాసనసభా, పార్లమెంటు ఎన్నికల విజయదుంధుబి మ్రొగించిన కూటమ్ని అయినటువంటి టిడిపి, జనసేన, బిజేపి పెద్దలకు, శ్రీకాకుళం శాసనసభా కూటమి అభ్యర్థి డైనమిక్ లీడర్ గొండు శంకర్, యూత్ ఐకాన్ ఎంపీ కింజరాపు రామ మోహన్నాయుడు విజయం సాధించినందుకు శుభాకాంక్షిలు తెలుపుతు హడ్కోకాలనికి చెందిన టిడిపి కార్యకర్త తాలాబత్తుల శ్రీనివాసరావు పేద ప్రజలకు పలు ముఖ్య కూడలిలో సుమారు రెండు వందల మందికి అన్నవితరణ చేపట్టారు. అనంతరం మాట్లాడుతూ యంగ్ లీడర్ గొండు. శంకర్ గెలుపు మరువరానిదని, ఆయన కళ, నెరవేరినందుకు ఆనందంగా ఉందన్నారు. గత కొన్ని సంవత్సరాలనుండి ఆయన ప్రజా నాడీ తెలుసుకున్నారని, సేవా తత్పురుషుడని, నిత్యాన్నధానంలో ఆయన చేసిన సేవకు ఎంత చెప్పినా తక్కువేనన్నారు. ఈ రోజు ఆయనను స్ఫూర్తిగా తీసుకొని అన్నధాన వితరణ చేపట్టానని, గొండు విజయాన్ని ఈ విధంగా జరుపుకోవటం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్త తాలాబత్తుల శ్రీనివాసరావు కుటుంబ సభ్యులు, లక్ష్మి, పవన్ కుమార్, బి.రవి, కె.అశోక్, డి.గణేష్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలో ప్రశాంతంగా, శాంతియుతంగా, విజయవంతంగా

ముగిసిన సాధారణ ఎన్నికలు - 2024 కౌంటింగ్ ప్రక్రియ

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్

పలాస/మందస, జూన్ 5, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా లో విజయవంతంగా కౌంటింగ్ నిర్వహణకు సూచనలు, సలహాలు అందజేసిన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా వారికి జిల్లా ఎన్నికల అధికారి డాక్టర్ మనజీర్ జీలాని సమూన్ ధన్యవాదాలు తెలియజేసారు. అలాగే జిల్లాలో గెలుపొందిన పార్లమెంట్ అభ్యర్థి వారికి, 8 నియోజకవర్గాల శాసన సభ్యులకు అభినందనలు తెలియజేసారు. జిల్లాలో నియోజకవర్గాలకు సంబంధించి కౌంటింగ్ పరిశీలకులు శేఖర్ విద్యార్థి, తలత్ పర్వేజ్ ఇక్బాల్ రోహీల్, మాలతుస్ ఎస్ సంగమ్, అనుజ కుమార్ దాస్, అశోక్ కుమార్, ఎస్ సంగీత, అజిజ్ శుక్లదాస్ లు, జిల్లాలో పోలింగ్ నిర్వహణ, స్ట్రాంగ్ రూమ్ భద్రత అలాగే కౌంటింగ్ ఏర్పాట్లలో భద్రతపై ప్రత్యేక దృష్టి సారించి ఎటువంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా భద్రతా ఏర్పాట్లు చేపట్టిన జిల్లా ఎస్పీ జి. ఆర్ రాధిక వారికి, ఆముదలవలస నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, టెక్కలి సబ్ కలెక్టర్, టెక్కలి రిటర్నింగ్ అధికారి నూరుల్ ఖమర్, జిల్లా రెవెన్యూ అధికారి ఎం. గణపతిరావు, జిల్లా పరిషత్ సిఈఓ వెంకటేశ్వరరావు, ఇచ్ఛాపురం, పలాస, పాతపట్నం, శ్రీకాకుళం, ఎచ్చెర్ల, నరసన్నపేట, నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు సుదర్శన్ దొర, డాక్టర్ భరత్ నాయక్, అప్పారావు, సి.హెచ్. రంగయ్య, లక్ష్మణమూర్తి, రామ్మోహనరావు, నోడల్ అధికారులు జడ్పీ సీఈవో వెంకటేశ్వరరావు, ఎన్నికల అధికారులు, సిబ్బందికి ధన్యవాదాలు తెలియజేసారు. ప్రశాంతంగా కౌంటింగ్ నిర్వహణకు సహకరించిన అభ్యర్థులు, పోలింగ్ ఏజెంట్లు, రాజకీయ పార్టీలు, సంస్థలు, మీడియాకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. సహాయ సహకారాలు అందజేసీమ ఎన్ సి సి, ఎన్స్ –సర్వేమెన్ లకు ధన్యవాదాలు తెలిపారు. అలాగే జిల్లా ప్రజలకు, ఓటర్లకు, జిల్లా రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది, అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, జిల్లా అధికారులు, నోడల్ అధికారులు, రిటర్నింగ్ అధికారులు, ఏఆర్ఓలు, సూపర్వైజర్లు, అసిస్టెంట్లు, మైక్రో అబ్జర్వర్లు, పోలీస్ అధికారులు, సిబ్బంది, కేంద్ర బలగాలు, అన్ని రకాల నిఘా స్క్వాడ్లు, సెక్టోరియల్ అధికారులు, నోడల్ అధికారులు నుండి బిఎల్ఓ గ్రామ స్థాయి వరకు అన్ని శాఖల అధికారులు, సిబ్బంది, ఫెసిలిటెటర్ ఇతర ఎన్నికల అధికారులు, తహసీల్దార్లు, మునిసిపల్ కమీషనర్లు, ఎంపీడిఓలు, సిబ్బందికి, ఎన్నికల కౌంటింగ్ అబ్జర్వర్లకు, ఎప్పటికప్పుడు కౌంటింగ్ ప్రక్రియను పరిశీలిస్తూ రిటర్నింగ్ అధికారులకు సూచనలు, పలు ఆదేశాలు ఇస్తూ ఎన్నికల కమీషన్ నియమ నిబంధనల మేరకు కౌంటింగ్ వేగంగా జరిగేలా, ఫలితాలను సకాలంలో వెల్లడించేలా చర్యలు తీసుకున్న జిల్లా కలెక్టర్ అనంతరం బుధవారం ఒక ప్రకటనలో అందరికి ధన్యవాదాలు తెలిపారు. శ్రీకాకుళం శివాని ఇంజనీరింగ్ కళాశాలలో ఏర్పాటుచేసిన కౌంటింగ్ కేంద్రాల్లో మంగళవారం ఉదయం నుంచి కౌంటింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు పార్లమెంటు, అసెంబ్లీ నియోజకవర్గాల కౌంటింగ్ ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించడం జరిగిందన్నారు.

అపరిశుభ్రత నడుమ మందస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం

పలాస/మందస, జూన్ 5, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజకవర్గంలో మందస మండలం మందస పంచాయతీలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైపు చూస్తేనే రోగాల బారిన పడతామని ప్రజలు ఆరోపిస్తున్నారు. పి హెచ్ సి కి వెళితే రోగం నయం అవడం పక్కన పెడితే ....లేనిపోని రోగాలు అంటుకుంటాయి అన్న ఆందోళనలో ప్రజలు ఉన్నారు. ఎక్కడ చూసినా అపరిశుభ్రత వాతావరణం దర్శనమిస్తుంది పీహెచ్ చుట్టుపక్కల విశాలమైన స్థలాలు ఉన్నప్పటికీ మురికి నీరు ఎక్కడికక్కడ నిలువ ఉండి దోమలు స్వైర విహారం చేస్తున్నాయి . పీహెచ్సీ చుట్టూ ఈ పరిస్థితి ఉంటే లోపల దానికి మూడు రెట్లు అధ్వానంగా అపరిశుభ్రతగా కనిపిస్తుంటుంది. వైద్యం కోసం ఉపయోగించిన చిరంజీవిలు దూది వ్యర్థాలు ఎక్కడికక్కడ కనిపిస్తాయి. రోగులకు ఉపయోగించిన సెలైన్ బాటిల్ తో పాటు రక్తపు దూదులు , ఇంజక్షన్లు నిల్వ ఉంచుతున్నారు. వీటి నుండి అనేక క్రిమి కీటకాలు ఏర్పడి అక్కడే తిరుగుతున్న వాటిని నియంత్రించే పరిస్థితి లేదు. మొక్కుబడిగా విధులకు వెళ్లి తూతూ మంత్రంగా ఫ్యాన్లు కింద కూర్చొని వైద్యులతో పాటు సిబ్బంది వెను తిరుగుతున్నారు తప్ప పి.హెచ్.సి స్థితి మార్చే ఆలోచన మాత్రం వారిలో కనిపించడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. ఒకవైపు రాష్ట్ర ప్రభుత్వం పీహెచ్సీ లోనే ప్రసవాలు జరిగేలా చర్యలు చేపడుతుంటే ఇక్కడ మాత్రం ప్రసవాలు కాదు కదా...? వచ్చిన రోగులకు పూర్తిస్థాయిలో వైద్యం కూడా అందడం లేదని అక్షర సత్యం. పంచాయతీల ప్రజలు వైద్యం కోసం ఈ పీహెచ్సీ కు వస్తుంటారు. అలాగే అనేకమంది గర్భిణీలు మాసాంతపు పరీక్షల కోసం వచ్చినప్పటికీ వారి ఇబ్బందులు అన్ని ఎన్ని కాదు. కూర్చునేందుకు సరైన సౌకర్యం లేక గర్భిణీలు బాలింతలు చెట్లి కింద స్వేద తీరాల్సిన పరిస్థితి ఉంటుంది ఇంత దూరం నుంచి వైద్యం కోసం వచ్చిన వారికి ఆసుపత్రి సిబ్బంది దురుసుగా మాట్లాడటం కనీసం గౌరవం ఇవ్వకుండా వ్యవహరించడం అనేక సందర్భాల్లో బయటపడ్డాయి.

ఇంత జరుగుతున్నా ఉన్నతాధికారులు మాత్రం ఈ పీహెచ్ యొక్క స్థితిగతులను దృష్టి సారించేందుకు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తుంది. వైద్య అధికారి మాటను పెడచెవిన పెట్టి సిబ్బంది, ఏఎన్ఎంలు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారన్నది పలువురి ఆరోపణ. ఏది ఏమైనా ఈ విషయంపై ఉన్నతాధికారులు దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దకపోతే రానున్న రోజుల్లో ప్రజలనుంచి తీవ్ర వ్యతిరేకత సరిచూడాల్సిన పరిస్థితి లేకపోలేదు . పీహెచ్సీ కు ఉన్న కొద్ది పేరును కూడా పోగొట్టుకొని పరిస్థితి దగ్గర్లోనే ఉన్నదన్నది కొందరి సీనియర్ వైద్యశాఖ సిబ్బంది అంటున్నారు.

పలు ఆలయాలలో కేఎస్ఎన్ఎస్ఎన్ రాజు ప్రత్యేక పూజలు

చోడవరం, జూన్ 5, మేజర్‌న్యూస్: చోడవరం పట్టణంలోని మరో కాణిపాకంగా విరాజిల్లుతున్న స్వయంభు విగ్నేశ్వర స్వామి ఆలయంలో టిడిపి, జనసేన, బిజెపి కూటమి అభ్యర్థి ,టిడిపి ఎమ్మెల్యే కె ఎస్ ఎన్ ఎస్ ఎన్ రాజు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు కొలమంచిలి షణ్ముఖ సాయి శ్రీనివాస్ పూజలు నిర్వహించారు. కాగా మూడవసారి టిడిపి ఎమ్మెల్యేగా గెలుపొందిన కేఎస్ఎన్ఎస్ఎన్ రాజును పార్టీ నాయకులు అభిమానులు కలసి శుభాకాంక్షలు తెలిపారు. మంగళవారం రాత్రి ఎన్నికల ఫలితాల అనంతరం సింహాచలం సింహాద్రి అప్పన్నను దర్శించుకున్నారు. అనంతరం తిరుగు ప్రయాణంలో గజపతినగరం గ్రామదేవత ముత్యమాంబ అమ్మవారు, స్థానిక అభయ ఆంజనేయ స్వామి వారి ని దర్శించుకుని పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు గూనూరు మల్లు నాయుడు, మాజీ జెడ్పిటిసి సభ్యులు కనిశెట్టి మత్స్య రాజు, షుగర్ ఫ్యాక్టరీ వర్కర్స్ యూనియన్ నాయకులు శరగడం రామునాయుడు, వేగి శ్రీనివాసరావు, వేగి ముత్యాల నాయుడు, పాల సంఘం అధ్యక్షులు పెంటకోట సూరిబాబు, టిడిపి యూత్ లీడర్ కనిశెట్టి నాగరాజు, ఆళ్ల రామకృష్ణ, కనిశెట్టి ఈశ్వరరావు, శిలపరిశెట్టి నాయుడు, తాత అప్పారావు, శిలపర శెట్టి సూర్యారావు, శ్రీనివాసరావు పార్టీ నాయకులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని ఎమ్మెల్యే రాజుకు అభినందనలు తెలుపుతూ శుభాకాంక్షలు తెలిపారు.

ఐఆర్ఎస్ సక్రమంగా జరగాలి : డి ఎం ఓ

పిహెచ్సి పరిధిలో పిచికారి పరిశీలన

పార్వతీపురం రూరల్, జూన్ 5, మేజర్‌న్యూస్: మండలంలోని పెదగొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో గల గిరిజన గ్రామాల్లో జరుగుతున్న మలేరియా నిర్మూలన క్రిమిసంహారక మందు పిచికారి జిల్లా మలేరియా అధికారి టి జగన్మోహన్రావు పరిశీలించారు. బుధవారం మండలంలోని చందలంగి, బట్టివలస గ్రామాల్లో జరుగుతున్న ఐఆర్ఎస్ కార్యక్రమాన్ని పీహెచ్ వైద్యులు జాహ్నవి, జి ధరణి,ఈవో వెంకట్ నాయుడు శంకర్రావు హెచ్పి తదితరులు కలిసి అప్పటికే దోమల నివారణ మందు పిచికారీ చేపట్టారు. ప్రతీ ఇంటికి స్ప్రేయింగ్ సక్రమంగా చేపడుతున్నదీ,లేనిదీ స్వయంగా తనిఖీ చేసారు. దోమల మందు ఎసిఎమ్ రసాయనం వినియోగించిన మోతాదు,గ్రామంలో ఇళ్ల సంఖ్య తదితర వివరాల పై ఆరా తీశారు.మార్కింగ్ వేసిన ఇళ్లకు స్ప్రే జరిగిన తీరును గమనిం చారు. గత నెల 15 నుండి మొదటి విడత స్ప్రేయింగ్ దోమల నివారణ చర్యలలో భాగంగా జిల్లా వ్యాప్తంగా జరుగుచున్నదనీ, మండలంలో 36 గ్రామాలకు గాను ఇప్పటికి 26 గ్రామాలలో స్ప్రేయింగ్ పూర్తి అయ్యింది అన్నారు. వీటితోపాటుగా డ్రైడే కార్యక్రమాలు,ఫీవర్ సర్వే,యాంటీ లార్వా ఆపరేషన్స్, శానిటేషన్ డ్రైవ్ మొద లగు దోమల నివారణ చర్యలను సంబంధిత శాఖల సమన్వయంతో ఎప్పటి కప్పుడు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు. జ్వరాలను సకాలంలో గుర్తించడంలో అలసత్వం వహిస్తే తగు చర్యలు తప్పవన్నారు.

శాఖా గ్రంథాలయాన్ని పరిశీలించిన

జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి

నరసన్నపేట, జూన్ 5, మేజర్‌న్యూస్: నరసన్నపేట లోని శాఖా గ్రంథాలయాన్ని బుధవారం ఆకస్మికంగా పరిశీలించిన జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి . కుమార్ రాజు, డిప్యూటీ లైబ్రేరియన్ వి . శంకర్రావు, గ్రంథాలయ నిర్వహణ తీరును, గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరాన్ని సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠకులకు విజ్ఞానాన్ని అందించే గ్రంథాలయాలు నిర్వహణలో గ్రంథాలయ సంస్థ ఎల్లప్పుడూ ఉత్తమ కార్యాచరణతో ముందుకు వెళుతుందని, పాఠకుల డిమాండ్ మేరకు పుస్తకాలు సరఫరా చర్యలు తీసుకుంటామని అన్నారు. నరసన్నపేట శాఖా గ్రంథాలయ గ్రంథపాలకులు ఎన్. ఛాయారతన్, సహాయకులు పాల్గొన్నారు.

స్టార్మ్ సిరీస్లో న్యూ గ్లోస్టర్ విడుదల

విశాఖపట్నం, జూన్ 5, మేజర్‌న్యూస్: ఆటోమొబైల్ బ్రాండ్ ఎంజీ (మొర్రిస్ గరాజ్స్), డిజర్ట్ స్టార్మ్, స్నోస్టార్మ్ సీరీస్లో కొత్త ఎంజీ గ్లోస్టర్ ను పరిచయం చేసిందని మీడియా ప్రతినిధి తెలిపారు.కొత్త ఎంజీ గ్లోస్టర్ స్టార్మ్ సీరీస్ సూక్ష్మంగా రూపొందించబడిందని, బ్లాక్ స్టార్మ్ ఎలిమెంట్స్తో ప్రేరణ చెంది కొత్త ఎంజీ గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్ టీరియర్ తో, వెళ్లిన ప్రతి చోట ఖచ్చితంగా ఆకట్టుకునే డ్యూయల్–టోన్ పెరల్ వైట్, బ్లాక్ ఎక్స్ టీరియర్ లో స్నోస్టార్మ్ లభిస్తోందని తెలిపారు. కొత్త గ్లోస్టర్ డిజర్ట్ స్టార్మ్ డీప్ గోల్డెన్ ఎక్స్ టీరియర్ ఆకట్టుకునే కాంట్రాస్ట్స్ కి ఆదేశించే బ్లాక్ గ్రిల్ నుండి రెడ్ కాలిపర్స్ తో బ్లాక్ అల్లాయ్ వీల్స్ కి బోల్డ్ బ్లాక్ హైలైట్స్తో లభిస్తోందని తెలిపారు. ఎంజీ మోటార్ ఇండియా చీఫ్ కమర్షియల్ ఆఫీసర్ సతీందర్ సింగ్ బజ్వా మాట్లాడుతూ ప్రీమియం ఫీచర్స్ కోసం భారతదేశపు ఎస్ యు వి ఔత్సాహికులలో గ్లోస్టర్ సాటిలేని సౌకర్యం, సదుపాయాలతో ప్రసిద్ధి చెందిందన్నారు. గత ఏడాది విడుదలైన గ్లోస్టర్ బ్లాక్ స్టార్మ్ కోసం ప్రీమియం ఎస్ యువీ బయ్యర్స్ నుండి మేము సానుకూలమైన ప్రతిస్పందనను అందుకున్నామని తెలియజేశారు.

గౌతు శిరీషకు మంత్రి పదవి

పలాస/మందస, జూన్ 5, మేజర్‌న్యూస్: మేజర్ న్యూస్ :: శ్రీకాకుళం జిల్లా పలాస నియోజవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గెలిచిన గౌతు శిరీష ఎన్నడూ లేని విధంగా భారీ మెజార్టీతో తెలుగుదేశం పార్టీ గెలిపించే నాయకురాలు గౌతు శిరీష అయితే పలాస నియోజక వర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేసిన అవినీతి ఆక్రమాలు బయట పెట్టే ఏకైక నాయకురాలుగా జిల్లా వ్యాప్తంగా నిలిచిన నాయకురాలు గౌత శిరీష అని చెప్పడం అని ఎటువంటి సందేహం లేదు అలాంటి గౌతు కుటుంబానికి చెందిన మాజీ మంత్రి గౌతు శ్యాంసుందర్ శివాజీ సలమరకు శిరీష కు 9వ తేదీన ఆరోగ్య శ్రీ మంత్రిగా ప్రకటించి నట్టు విశ్లేష సమాచారం ఏది ఏమేప్పటికీ శ్రీకాకుళం జిల్లా కు ముగ్గురు మంత్రి పదవులు కన్ఫర్మ్ అని పుకారు షికారు చేస్తుంది.

టిడిపి కార్యాలయం వద్ద కోలాహలం

తరలి వస్తున్న కార్యకర్తలు అభిమానులు

శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్: ఉమ్మడి కూటమి టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఘనవిజయం సాధించిన గోండు శంకర్ ను కలిసేందుకు టీడీపీ.నాయకులు. కార్యకర్తలు. అభిమానులు. కూటమి కార్యాలయానికి అధిక సంఖ్యలో పాల్గొని పూలమాలలు. బొకేలు. దుశ్శాలువాలతో ఘనంగా సత్కరించారు.ఉదయంనుంచి కూడా భారీగా పార్టీ శ్రేణులు బారులు తీరాలు వచ్చే ప్రతీ ఒక్కరూ శంకర్ తో కలిసి ఫోటోలు దిగేందుకు పోటీ పడ్డారు.మహిళలు కూడా పాల్గొని శంకర్ కు తిలకధారణ దిద్దారు.శంకర్ జిందాబాద్.సిఎం చంద్రబాబు జిందాబాద్. తెలుగుదేశం జిందాబాద్ అంటూ నినాదాలతో కార్యాలయ ఆవరణ అంతా హోరెత్తించారు.స్వీట్టు.పండ్లు పంపిణీ చేశారు.

నీట్ పరీక్షలో నెగ్గిన బొబ్బిలి అమ్మాయిలు

బొబ్బిలి, జూన్ 5, మేజర్‌న్యూస్: నారాయణ కళాశాల విశాఖపట్నం లో చదువుకొని బొబ్బిలి పట్టణ విద్యార్థులు మొన్న జరిగిన నీట్–20 24 ఫలితాల్లో విజృంభించారు. నీట్ –2024 లో 720 మార్కులకు గాను 700 మార్కులతో డోకుల శరణ్య (700/720) సాధించి మరియు 720 కి 600 మార్కులు పై సాధించిన ఏ కావ్యాంజలి, (695 / 720), బి ప్రహర్షిత, (692/720), పి దీపిక (665/720), సీ హెచ్ లావణ్య కుమారి (646/ 720), కే శ్రావ్య (624/720)మా బొబ్బిలి పట్టణ విద్యార్థులందరికీ కళాశాల డీజీఎం హనుమంతరావు గారు మరియు బొబ్బిలి డివిజన్ ఏజీఎం సతీష్ కుమార్ అభినందనలు తెలిపారు.

శ్రీకాకుళం చరిత్రలో

అత్యధిక మెజార్టీ సాధించిన శంకర్

శ్రీకాకుళం, జూన్ 5, మేజర్‌న్యూస్: శ్రీకాకుళం నియోజకవర్గ శాసనసభ్యునిగా 52,522 ఓట్ల మెజార్టీతోగెలుపొందిన గొండు శంకర్ స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత శ్రీకాకుళం నియోజకవర్గము నుండి ఎమ్మెల్యేగా అత్యధిక మెజార్టీతో గెలుపొంది, చరిత్ర సృష్టించిన గొండు శ

నర్సీపట్నంలో కారు బీభత్సం స్పాట్లో వ్యక్తి మృతి

నర్సిపట్నం అర్బన్, జూన్ 5, మెజర్న్యూస్: నర్సిపట్నం పురపాలక సంఘం పరిధిలో స్థానిక సిబిఎం కాంపౌండ్ నందు రోడ్డు ప్రక్కన చిరు వ్యాపారం చేసుకుంటున్న వ్యక్తిని కారు తో గుద్దించగా వ్యక్తి మృతి చెందాడు. వివరాల ప్రకారం నర్సీ పట్టణంలో నుండి పీనారీ పాలెం వైపు వెళ్తున్న ఏపీ40 ఏవి 4554. నంబరు గ్రాండ్ విటారా కారు రోడ్డు ప్రక్కన మామిడిపళ్ళు సెనగ కాయలు అమ్ముకుంటున్న వ్యక్తి పైనుండి దూసుకుపోవడంతో కోమనపల్లి వెంకటరమణ అనే వృద్ధుడు నర్సీపట్నం అయ్యన్న కాలనీకి చెందిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.. కారు వేగం బట్టి చూస్తే రోడ్డు ప్రక్కన సెనగ కాయలు మామిడిపళ్ళు అమ్ముతున్న వ్యక్తి పైనచి దూసుకెళ్లి విద్యుత్ స్తంభాన్ని గుద్దింది దీంతో విద్యుత్ స్తంభం పూర్తిగా విరిగిపోయింది. విరిగిపోయిన స్తంభాన్ని తొలగిస్తే తప్ప మృతదేహం తీయడానికి వీలుపడలేదు. కారు కింద మృతదేహం గంటల తరబడి ఉండిపోయింది. యాక్సిడెంట్ చేసిన కారు గల వ్యక్తులు కారు వదిలి పారిపోయారు. నర్సీపట్నం పట్టణ పోలీసులు ఎస్సై సుధాకర్. ఎస్సై ఉమామహేశ్వరరావు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీ నూకంబికను దర్శించిన సీఎం రమేష్ కుటుంబ సభ్యులు

అనకాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన శ్రీ నూకంబిక అమ్మవారిని బుధవారం సార్వత్రిక ఎన్నికల్లో అనకాపల్లి పార్లమెంటు సభ్యునిగా సీఎం రమేష్ ఘనవిజయం సాధించిన సందర్భంగా కుటుంబ సమేతంగా దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన ఆయనకు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్, అచ్యుత దంపతులు ఘనంగా స్వాగతం పలికి అమ్మవారి దర్శనం అనంతరం సాలువ, జ్ఞాపకతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారి ప్రసాద్, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా తీర్పును స్వాగతిస్తున్నాము

- ఓటమిపై విశ్లేషించుకుంటాం
- వైసిపి ఓటమిపై మీడియాతో మాట్లాడిన కేకే రాజు

అక్కయ్యపాలెం, జూన్ 5, మేజర్న్యూస్: ఈ నెల 4న వెలువడిన ఎన్నికల ఫలితాలలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఓటమి మా పార్టీ యామరపాటేనని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ కేకే రాజు గారు అన్నారు. ఈ మేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కేకే రాజు మాట్లాడారు. గత 25 సంవత్సరాలుగా నాకు రాజకీయాలు అంటే చాలా ఆసక్తిని రాజకీయాలపై విశ్లేషించడం రాజకీయ పత్రికలు చదవడం అంటే చాలా ఇష్టమని అన్నారు. ఆ ఆసక్తితోనే ప్రజాసేవ చేసేందుకు గత ఆరు సంవత్సరాల క్రితం ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావడం జరిగిందని అప్పటినుండి ప్రజలతో మమేకమవుతూ 2019 ఎన్నికల్లో పోటీచేసి స్వల్ప ఓట్ల తేడాతో ఓటమి చెందినప్పటికీ అప్పటినుండి ప్రజల మధ్యలో ఉంటూ ప్రతి సమస్యను పరిష్కరిస్తూ అనేక అభివృద్ధి కార్యక్రమాలు ఈ విశాఖ ఉత్తర నియోజకవర్గంలో చేపట్టడం జరిగిందని అన్నారు. అనేక పెట్టుబడులను ఈ నియోజకవర్గంలో తీసుకురావడం ద్వారా ఉపాధి అవకాశాలు మెరుగుపరచడం జరిగిందని అన్నారు. నా వ్యాపారం, వ్యక్తిగత జీవితం, ఫ్యామిలీ కంటే ప్రజలతోనే ఎక్కువ మమేకపోవడం జరిగిందని అన్నారు. గత 6 సంవత్సరాలలో ప్రతి గడపకు వెళ్ళడం జరిగిందని అన్నారు. కూటమి నాయకులు అధికారం కోసం వారు అవలంబించి వివిధ ఆలోచనలు వారికి ఫలించాయని, దానికి తోడు మా పార్టీ యామరపాటే ఈ ఓటమికి కారణం అయి ఉండొచ్చని భావిస్తున్నానని అన్నారు. 2019 ఎన్నికలల్లో 3 పార్టీలకి విడిగా పడిన ఓట్లు.. ఈ సారి కూటమిగా ఏర్పడటంతో ఆ ఓట్లు అన్ని ఆ యా కూటమి అభ్యర్థికి పడటంలో కూటమి విజయానికి కారణం అయ్యిందని అన్నారు. మా ప్రభుత్వం సచివాలయం వ్యవస్థ ద్వారా చేపట్టిన అనేక సంక్షేమ ఫలాలు ద్వారా ప్రజలకు మంచి జరిగింది, కాని లబ్ధిదారులకు మా పార్టీ నాయకులకు సమన్వయం లేకపోవడంతో కూడా పార్టీకీ అన్యాయం జరిగిందని భావిస్తున్నానని అన్నారు. విశాఖ అంటే నాకు పిచ్చి ప్రేమ అని, ఉత్తరాంధ్ర అభివృద్ధి కోసం నా పోరాటం ఆగదని అన్నారు. ఏది ఏమైనా కూటమి తరుపున గెలిచిన అభ్యర్థులకు నా హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నానని అన్నారు. గెలిచిన కూటమి ప్రభుత్వం ప్రజలకు మంచి చేయాలని కోరుకుంటున్నానని అన్నారు. గత 6 సంవత్సరాలలో నేను చేపట్టిన ప్రతీ కార్యక్రమం వెంట సహకరించిన నాయకులకు కార్యకర్తలకు మీడియా మిత్రులకు ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

బండారుకు అభినందనల వెల్లువ



దేవరాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: మాడుగుల శాసనసభ్యులుగా భారీ మెజార్టీతో గెలుపొందిన బండారు సత్యనారాయణమూర్తిని బుధవారం మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు దేవరాపల్లి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా శాలువతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ, అనకాపల్లి పార్లమెంటు టిడిపి ఉపాధ్యక్షుడు చల్లా నానాజీ, ఎంపీటీసీ మొల్లి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ చల్లా తాతయ్యలు, గుల్లిపల్లి మురళి, బంధం అప్పలరాజు, కొమర బాబురావు, వంజంగి సూర్యనారాయణ, దీవి శంకరరావుతో పాటు పలువురు నాయకులు పాల్గొని అభినందనలు తెలియజేశారు.

పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలి

అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఎస్ కే కాశీం

కె.కోటపాడు, జూన్ 5, మేజర్న్యూస్: మానవాళి మనుగడకు ముప్పు వాటిల్లకుండా పర్యావరణ పరిరక్షణకు ప్రతి విద్యార్థి తమ వంతు కృషి చేయాలని అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం పిలుపునిచ్చారు. బుధవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవాన్ని పురస్కరించుకొని అయ్యన్న విద్యాసంస్థల క్రీడా మైదానంలో స్కూల్ విద్యార్థులతోపాటు డిగ్రీ,జూనియర్ కాలేజీల జాతీయ సేవా పథకం (ఎన్.ఎస్.ఎస్) ఆధ్వర్యంలో ఆయన మొక్కలను నాటారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ ఖాసీం మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించడంను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించేలా ప్రజలకు విద్యార్థులు అవగాహన కల్పించాలని కోరారు. మొక్కలను నాటడంతో పాటు వాటిని పెంచే బాధ్యత కూడా చేపట్టాలని అయ్యన్న విద్యాసంస్థల అధినేత డాక్టర్ ఖాసీం అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.ఎస్.ఎస్. పీఓలు గాడి అప్పారావు, సీముసిరి రమణ, ఉపాధ్యాయులు,అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

అయ్యన్నపాత్రుడుకు శుభాకాంక్షలు తెలిపిన జనసేన నాయకులు

నర్సీపట్నం, జూన్ 5, మేజర్న్యూస్: నర్సీపట్నం ఎమ్మెల్యేగా భారీ మెజార్టీతో విజయం సాధించిన మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడుకు జనసేన నాయకులు అభినందనలతో ముంచెత్తారు. బుధవారం నర్సీపట్నం నియోజకవర్గ జనసేన ఇన్చార్జ్ రాజాన వీరసూర్యచంద్ర ఆధ్వర్యంలో నాయకులు, జనసైనికులు భారీగా అయ్యన్న గృహానికి చేరుకొని పుష్పగుచ్చాలు అందించి ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సూర్యచంద్ర మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా ఎన్డీఏ కూటమి భారీ విజయం సాధించడం హర్షణీయమన్నారు. రాష్ట్ర ప్రజలు ఎంతో నమ్మకంతో ఎన్డీఏ కూటమికి పట్టం కట్టారని, కూటమి పాలనలో ఆంధ్ర రాష్ట్రం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. జనసైనికుల సత్తా ఈ ఎన్నికల్లో స్పష్టమైందన్నారు. అయ్యన్నకు శుభాకాంక్షలు తెలిపిన వారిలో జనసేన పట్టణ అధ్యక్షులు అద్దేపల్లి గణేష్, నాయకులు మారిశెట్టి రాజా, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, సీనియర్ నాయకులు రేగుబళ్ల శివ, మాకవరపాలెం నాయకులు సంతోష్, ఎస్సీ ఎల్ కన్వీనర్ డాక్టర్ కోన నారాయణరావు, మారిశెట్టి రాజా, గూడెపు తాతబాబు తదితరులు పాల్గొన్నారు.

నూకాంబిక దేవస్థానం ట్రస్ట్ బోర్డు పదవులకు రాజీనామా

అనకాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: 2024 ఎన్నికలలో రాష్ట్రంలోనూ.. అనకాపల్లి లోనూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఓటమి చెంది, ప్రభుత్వ కాలపరిమితి ముగిసిన సందర్భంగా నైతిక బాధ్యత వహిస్తూ తాము తమ పదవులకు రాజీనామా చేస్తున్నట్టు చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావులు తెలియజేసారు. ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్ కి తమ రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ధర్మకర్తలు మాట్లాడుతూ.. 2023 ఆగష్టు 30 న రాష్ట్ర ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహనరెడ్డి, రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ ఆశీస్సులతో అమ్మవారి దేవస్థానంలో ప్రమాణ స్వీకారం చేసామని, చరిత్రలో నిలిచిపోయే అమ్మవారి ఆలయ పునర్నిర్మాణం లో పాలుపంచుకొనే అదృష్టం తమకు దక్కిందని, ఎన్నికల కోడ్ పరంగా అమ్మవారి కొత్త అమావాస్య జాతరలో పాల్గొనలేకపోయామనే వెలితి ఉన్నప్పటికీ తమ హయాములో దసరా ఉత్సవాలు, ధర్మోత్సవాలు, సంక్రాంతి సంబరాలు లాంటి అనేక కార్యక్రమాలను నిర్వహించే అవకాశం అమ్మవారు కల్పించారని అన్నారు. తమ కాలపరిమితిలో తమ విధినిర్వహణలో సహకారం అందించిన ఈఓ, సహాయ కమీషనర్ బండారు ప్రసాద్ కి,అర్చకులకు, ఆలయ సిబ్బంది కి, శ్రీ నూకాంబిక అమ్మవారి భక్త బృందాలైన అదిబాబు అమావాస్య యూత్, మాలాధారణ సంఘం, భజన మండలి వారికి, దాతలకు తమ ధర్మకర్తల మండలి తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు

తగరపువలస, జూన్ 5, మేజర్న్యూస్: స్థానిక ఒకటవ వార్డు, జి.వి యం సి ప్రాథమిక పాఠశాల, బంగ్లామెట్ట ప్రధానోపాధ్యాయులు రెడ్డిపల్లి అప్పలరాజు ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి వార్డు మొత్తం ర్యాలీ నిర్వహించి ప్రపంచ పర్యావరణ దినో త్సవ ఆవశ్యకత గురించి వివరించారు. మానవ తప్పిదాలు వల్ల అనేక అనర్థాలు జరుగుతున్నాయని ప్లాస్టిక్ , పాలథిన్ వాడకాలను తగ్గించి గుడ్డ, పేపర్ సంచులను ఉపయోగిస్తే బాగుంటుందని తెలియజేశారు. మనం పుట్టిన దగ్గర నుండి మరణించే వరకు మనల్ని ప్రకృతి కాపాడుతుందని, అడగనిదే అమ్మ యైనా అన్నం పెట్టదని కానీ ప్రకృతి మనం ఆడగకుండానే ఎన్నో వనరులను అందించిందని, మన స్వార్థం కోసం మనం ఇష్టం వచ్చినట్లుగా వనరులను ఉపయోగించుకుంటున్నామని ఇప్పటికైనా మన మందరము కలిసికట్టుగా బాధ్యత వహించి భావితరాలకు ఉపయోగపడేలా మొ క్కలు నాటాలని తెలియ జేశారు. ఇంటింటికి వెళ్లి ప్రతి ఒక్కరు తమ పుట్టినరోజు నాడు మొక్కలను నాటాలని తెలియజేస్తూ పర్యావరణ ప్రాధాన్యతను గురించి వివరించారు. 2022 జూన్ 5తో ప్రపంచ పర్యావరణ దినోత్సవం సంబరాలకు 50 ఏళ్లు పూర్తయ్యాయని తొలిసారిగా స్వీడన్ లో 1972వ సంవత్సరం లో ఐక్యరాజ్యసమితి నిర్వహించిన పర్యావరణ పరిరక్షణ సదస్సు లో వాతావరణ మార్పులను గమనిస్తూ తగు చర్యలు చేపట్టాల్సిన అవసరముందని గుర్తించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నరహరిశెట్టి రమేష్, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు విశాఖలో ప్రమాణ స్వీకారం చేయాలి

ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష
-భీమిలి ఎమ్మెల్యే గంట శ్రీనివాసరావు
అభినందించిన తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్

భీమునిపట్నం, జూన్ 5, మేజర్న్యూస్: ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో ప్రమాణ స్వీకారం చేయాలి ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్ష అని తెలుగు శక్తి అధ్యక్షుడు బి.వి.రామ్ అన్నారు. భీమిలి ఎమ్మెల్యేగా గంట శ్రీనివాసరావు ఘన విజయం సాధించిన నేపథ్యంలో బుధవారం భీమిలి క్యాంప్ ఆఫీసులో బి.వి.రామ్ కలిసి శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. వైసిపి ప్రభుత్వం విశాఖను పరిపాలన రాజధానిగా చేస్తానని చెప్పడాన్ని ఉత్తరాంధ్ర ప్రజలు ఏమాత్రం అంగీకరించలేదన్నారు. ఇందుకు ప్రత్యక్ష ఉదాహరణగా ఉత్తరాంధ్రలోని మొత్తం 34 అసెంబ్లీ నియోజకవర్గాలలో 32 నియోజకవర్గాలలో కూటమి అభ్యర్థులను ప్రజలు గెలిపించారన్నారు. అఖండమైన ప్రజల తీర్పు ద్వారా ఆంధ్రప్రదేశ్ ఏకైక రాజధాని అమరావతి మాత్రమే కొనసాగాలనే విషయం మరోసారి స్పష్టమైందన్నారు. ఈ నేపథ్యంలోనే ఉత్తరాంధ్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు విశాఖపట్నంలో ప్రమాణస్వీకారం చేయాలని ఆకాంక్షించారు. ఇదిలా ఉండగా వైసీపీ నేతలు విశాఖ పరిపాలన రాజధాని పేరుతో భీమిలి నియోజకవర్గంలోనే ఎన్నో భూ అక్రమాలకు పాల్పడ్డారని ఆరోపించారు. ఈ పరిస్థితులలో అన్ని అక్రమాలపై సమగ్ర విచారణ జరిపించి దోషులను చట్టం ముందు నిలబెట్టవలసిన అవసరం ఉందన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి చేసిన ప్రజా వ్యతిరేక పాలన కారణంగానే రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలు వైసీపీని ఘోరాతి ఘోరంగా ఓడించారన్నారు. ఈ సందర్భంగా గంటా శ్రీనివాసరావు మాట్లాడుతూ బి.వి.రామ్ కోరిన విధంగా విశాఖలోనే ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం చేసేందుకు తన వంతుగా ప్రయత్నం చేస్తానన్నారు. అదే విధంగా భూ అక్రమాల పై కూడా సమగ్రమైన విచారణ జరుగుతుందని పేర్కొన్నారు. గంటా శ్రీనివాసరావు గారిని కలిసిన వారిలో విశాఖ పార్లమెంటు తెలుగు దేశం కమిటీ కార్యదర్శి బోడేపూడి దొరబాబు, డాక్టర్ పవూర్ నికుంజ్, తెలుగు దేశం నాయకులు తోకల శివ నాగేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

జగదాంబ జంక్షన్ క్లాక్ టవర్ పనులను
పరిశీలించిన జివిఎంసి కమీషనర్

విశాఖపట్నం, జూన్ 5, మేజర్న్యూస్: నగర సుందరీకరణలో భాగంగా మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ పరిధిలో జగదాంబ జంక్షన్ సమీపం లో నిర్మిస్తున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరితగతిన పూర్తి చేయాలని జివిఎంసి కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జోన్-4 పరిధిలో జగదాంబ జంక్షన్ లో జరుగుచున్న క్లాక్ టవర్ నిర్మాణ పనులను ఇంజనీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరములో కూడళ్లు అభివృద్ధిలో భాగంగా జగదాంబ జంక్షన్ లో ఆకర్షణీయమైన క్లాక్ టవర్ నిర్మాణం చేపట్టడం జరిగిందని, పనులు దాదాపు పూర్తయ్యాయని క్లాక్ టవర్ కు ఆకర్షణీయమైన రంగులు వేసి అందంగా తీర్చిదిద్ది, క్లాక్ టవర్ ఆవరణ లో జరుగుచున్న పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని, జగదాంబ జంక్షన్ రోడ్డు సెంటర్ మీడియన్ లో ఎత్తుపల్లాలు లేకుండా సమాంతరం చేసి ఆకర్షణీయమైన మొక్కలు నాటి వాటి నిర్వహణ పనులు చేపట్టాలని పర్యవేక్షక ఇంజనీరు వినయ్ కుమార్ ను కమీషనర్ ఆదేశించారు. అనంతరం జగదాంబ జంక్షన్ నుండి పాత పోస్ట్ ఆఫీస్ వరకు జరుగుచున్న రోడ్డు విస్తరణ పనులను పరిశీలించారు. లేపాక్షి జంక్షన్ వద్ద వాహనాలు రాకపోకలకు ఎటువంటి ఆటకం కలగకుండా సర్కిల్ నిర్మాణం పనులు చేపట్టాలని, అలాగే రోడ్డు విస్తరణ పనులు వేగవంతం చేయడంతో పాటు కొత్త రోడ్డు జంక్షన్ వద్ద కల్వర్టు నిర్మాణ పనులు వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని పర్యవేక్షక ఇంజినీరు పి.వి.వి సత్యనారాయణ రాజును కమీషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ పివిడి ప్రసాద్ రావు, డిడిహెచ్ దామోదరావు, కార్యనిర్వాహక ఇంజనీర్లు సుబ్బారావు, సంతోషి, ఏఎంఒహెచ్ రాజేష్, ఏసిపి ఝాన్సీ, టిపిఓ వినయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ అభ్యర్థి చింతకాయల అయ్యన్నపాత్రుడికి డిక్లరేషన్ ఫారం

నర్సీపట్నం అర్బన్, జూన్ 5, మేజర్న్యూస్: నర్సీపట్నం తెలుగుదేశం పార్టీ తరపున పోటీచేసిన చింతకాయల అయ్యన్నపాత్రుడు 24676 భారీ .మెజార్టీతో గెలుపొందడంతో నర్సీపట్నం ఆర్డిఓ హెచ్.వి జయరాం గెలుపొందిన డిక్లరేషన్ ఫారం ను అందించారు.

ఢిల్లీలో నారా చంద్రబాబు నాయుడుకి స్వాగతం పలికిన అనకాపల్లి ఎం.పీ సీఎం రమేష్

అనకాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు బుధవారం సాయంత్రం 4 గంటలకు ఎన్డీఏ సమావేశంలో పాల్గొనడానికి ఢిల్లీ చేరుకున్న నేపథ్యంలో అనకాపల్లి బీజేపీ ఎంపీగా విజయం సాధించిన సీ.ఎం రమేష్ ఘనంగా ఢిల్లీ లో స్వాగతం పలికారు. కాబో యే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రికి ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేసి సత్కరిం చారు. ఈ సందర్భంగా చంద్రబాబు సైతం భాజపా అభ్యర్థిగా రాష్ట్రంలో అత్యధిక మెజార్టీ సాధించిన సీ.ఎం రమేష్ కు అభినందనలు తెలియజేసారు. ఈ సంద ర్భంగా సీ.ఎం రమేష్ మాట్లాడుతూ సింహాచలంలో గల వరాహ లక్ష్మి నరసిం హస్వామిని బుధవారం ఉదయమే దర్శించి అనంతరం శ్రీకాకుళం ఎం.పీ కింజర పు రామ్మోహన్ నాయుడుతో కలిసి ఢిల్లీ కు చేరుకున్నాం అని నరేంద్ర మోదీ మూడోసారి ప్రధాని పదవి చేపట్టేందుకు జూన్ 8న ఢిల్లీలోని కర్తవ్యపథ్ లో ప్రమాణస్వీకార మహోత్సవం జరగనుంది అని ఈ కార్యక్రమానికి బీజేపీ పాలిత సీ.ఎం లతో పాటు ఎన్డీఏ కూటమి నేతలు హాజరుకానున్నారని తెలియజేశారు.

కేబుల్ ఆపరేటర్లును టిడిపి ప్రభుత్వం ఆదుకోవాలి

రాష్ట్రంలో టిడిపి గెలుపుపై కేబుల్ ఆపరేటర్లు వేడుకలు

తగరపువలస, జూన్ 5, మేజర్న్యూస్: రాష్ట్రంలో అధికారం చేపట్టిన టిడిపి కూటమి కేబుల్ ఆపరేటర్లును ఆదుకోవాలని ఎ. పి. కేబుల్ ఆపరేటర్లు జె.ఎ.సి. డిమాండ్ చేసింది. బుధవారం స్థానిక కేబుల్ ఆపరేటర్లు కార్యాలయంలో పోరాట కమిటీ సభ్యులు కె. నారాయణ రావు, బి. బి. ఎ. యూనియన్ అధ్యక్షులు గాడు అప్పలనాయుడు, ప్రకాష్, బంగారయ్య, వెంకట రమణ, సూరి, గోవిందరావు, వెంకటరావు, రామారావు ఆధ్వర్యంలో రాష్ట్ర టిడిపి కూటమి సాధించిన విజయం పై కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ రావు మాట్లాడితూ పాదయాత్రలో జగన్మోహన్ రెడ్డి అధికార%శీ% చేపడితే సమస్య పరిష్కరిస్తామని చెప్పి కేబుల్ ఆపరేటర్లపై ఆదేశాలు జారీ చేసి వ్యాపారం దెబ్బ తీశారన్నారు. నారా భువనేశ్వరి పర్యటనలో కేబుల్ ఆపరేటర్ల సమస్యలు చెప్పగా ఎన్నికల్లో మద్దతు ఇవ్వమని అడగడం రాష్ట్ర వ్యాప్తంగా టిడిపికి ప్రసారం నిర్వహించామన్నారు. రాష్ట్రంలో కూటమి నాయకులకు తమ సమస్యలను వినతిపత్రం పంపించామన్నారు. కేబుల్ రంగాన్ని పరిశ్రమంగా గుర్తించాలని, ఏపీ ఫైబర్ లో బాక్స్ కు 59 రూపాయలు రెంట్ తీసేయాలి అన్నారు. కేబుల్ కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డీలేని రుణాలు ఇవ్వాలన్నారు. కేబుల్ ఆపరేటర్లకు చట్టపరమైన భద్రత కల్పించాలన్నారు.

సీఎం రమేష్‌ను సత్కరించిన డీవీఎంసీ మెంబర్ రేబాక మధుబాబు

అనకాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: కూటమి ఇంతటి విజయాన్ని సాధించిన సందర్భంగా అనకాపల్లిలో నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్న అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు సీఎం రమేష్ ని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి దాడి రత్నాకర్ ఆధ్వర్యంలో బుధవారం అనకాపల్లి జిల్లా విజిలెన్స్ సెంటర్ మానిటరింగ్ కమిటీ మెంబర్ రేబాక మధుబాబు టిడిపి నాయకులు వేగి దొరబాబు, రేబాక ఇంద్ర కుమార్‌లతో కలిసి సత్కరించి పుష్ప గుచ్చం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనకాపల్లి జిల్లా ప్రజలు మీ పై నమ్మకంతో అఖండ విజయాన్ని మీకు బహుమతిగా ఇచ్చారు, మీ పై పెట్టుకున్న నమ్మకాన్ని అనకాపల్లినీ అభివృద్ధి వైపు నడిపించింది. కార్యకర్తలకు అండగా ఉంటారని, యువతకి ఉద్యోగ అవకాశాలు వచ్చేలా అవకాశాలు కల్పిస్తారని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు.

కొణతాల విజయం వెనక మరో రామకృష్ణ

-కొణతాలకు కొడుకుగా మారిన అల్లుడు రామ్మీ

అనకాపల్లి ప్రతినిధి, జూన్ 5, మేజర్న్యూస్: అలుపెరగని సాధారణ వ్యక్తిగా ఉంటూ ప్రజల మధ్య తన జీవితం అంటూ ఎన్ని రాజకీయ పదవులు చేపట్టిన తాను ఎల్లవేళలా ప్రజల మనిషిని అంటూ సాదాసీదాగా ఉంటున్న మాజీమంత్రి కొణతాల రామకృష్ణ అనకాపల్లి ఎమ్మెల్యేగా గెలుపొందడానికి వెనక ఉంటూ నడిపిస్తున్న కొణతాల పెద్దల్లుడు భీమరశెట్టి రామకృష్ణ (రామ్మీ)ప్రధాన పాత్ర వహించారు .జనసేన పార్టీలో చేరడం దగ్గర నుండి కొణతాల కు ఎమ్మెల్యే సీటు లభించడం ఎన్నికల్లో పోటీ చేయడం వంటి వాటి వెనక వెన్నంటే ఉంటూ మరో రామకృష్ణ (రామ్మి) చేసిన చేసిన కృషి ఈసారి కొణతాల గెలుపుకు కారణం అయింది. అనకాపల్లి అభివృద్ధికి అసలైన జనహృదయనేత రామకృష్ణ అన్ని వర్గాలు, అన్ని పార్టీల సహకారంతో అనూహ్య విజయం సాధించేందుకు కొణతాలకు అల్లుడైన, కొడుకైన రామ్మీ చేసిన కృషి. కొణతాల ఏ రాజకీయ పదవుల్లో ఉన్నప్పటికిని రామ్మీ కొణతాల పేరు నిలబెట్టేందుకు అల్లుడు రామ్మీ అనకాపల్లిలో మామ కొణతాల రామకృష్ణ విజయానికి తీవ్రమైన కృషి చేశారు. నాయకులకు,కార్యకర్తలకు ప్రజల్లో కూటమి తరపున ఎలా ప్రచారం చేయాలి ఏ రకంగా వెళ్లాలి అనే విషయాలను కొణతాల కంటే రామ్మీనే దగ్గరగా ఉంటూ వారికి దిశా నిర్దేశం చేశారు.అనకాపల్లిలో జరిగిన ఎన్నికలలో ప్రత్యక్షంగా పరోక్షంగా అందరి ని కలుపుకుంటూ పోతూ ఎన్నికలలో కొణతాల విజయానికి కృషిచేసారు. కొణతాల కు మినిస్టర్ పదవి వచ్చాక ఆయన రాష్ట్ర అభివృద్ధిలో బిజీగా ఉన్నప్పటికిని ఆయన తరపున అనకాపల్లిలో అన్ని కార్యక్రమాలలో పాల్గొనేందుకు రామ్మీని సిద్ధంగా ఉండాలి అంటూ పార్టీ శ్రేణులు కోరుతున్నాయి. అనకాపల్లి అభివృద్ధికి కొణతాల చేయబోయే అభివృద్ధిలో రామ్మీ కీలకపాత్ర వహించనున్నారని ఇక్కడ ప్రజలు అంటున్నారు.

పలు గ్రామాలలో టీడీపీ శ్రేణుల సందడి

దేవరాపల్లి, జూన్ 5, మేజర్న్యూస్: మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ శ్రేణులు విజయోత్సవ సంబరాలు చేశారు. రాష్ట్రంలో కూటమి ఊహించని గెలుపు సాధించడంతోపాటు మాడుగుల నియోజకవర్గంలో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి కు అఖండ మెజార్టీ చేకూరడంతో, తెలుగు తమ్ముళ్లు కేక్ కటింగ్ చేసి స్వీట్ లు పంచారు. మండలంలోని చింతలపూడి, తామరబ్బా పంచాయతీల తెదేపా పార్టీ శ్రేణులు కేక్ కటింగ్ చేసి సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముసలి పైడిరాజు, శెట్టి మంగరాజు, కొమ్ము శంకర్, శావు గంగులు, కొమ్ము వినోద్, కొమ్ము వెంకటేష్, తదితరులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

పోరాట యోధుడు పుణ్యరావుకు ఘన నివాళి

అరకులోయ, జూన్ 5, మేజర్న్యూస్: పోరాట యోధుడు, సిపిఎం నాయకుడు చొంటిన. పుణ్యరావుకు గిరిజన ప్రాంతం సిపిఎం నాయకులు, కార్యకర్తలు బుధవారం ఘన నివాళులర్పించారు.నమ్మిన సిద్ధాంతాలకు కట్టుబడిన సిపిఎం నాయకుడు పుణ్య రావు తృతీయ వర్ధంతిని పురస్కరించుకొని స్థానిక గిరిజన సంఘం కార్యాలయ భవనంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి రెండు నిమిషాలు మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కమిటీ నాయకుడు కిండంగి.రామారావు ఆధ్వర్యంలో ఏర్పాటు అయిన సమావేశంలో సిపిఎం కార్యదర్శి వర్గ సభ్యుడు కిల్లో.సురేంద్ర మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల్లో సిపిఎం అరకులోయ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన పాచిపెంట.అప్పలనర్సకు లక్ష 23 వేలకు పైగా ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భవిష్యత్తులో ఆదివాసుల చట్టం, హక్కులు పరిరక్షించేందుకు పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు వి.ఉమామహేశ్వర రావు, పొద్దు.బాలదేవ్, జన్ని.భగత్ రామ్,బుజ్జిబాబు, రామన్న తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడే బాధ్యత అందరూ తీసుకోవాలి

ఆనందపురం, జూన్ 5, మేజర్ న్యూస్: పర్యావరణ దినోత్సవం సందర్భంగా ఆనందపు రం మండలం బొడ్డపాలెం గ్రామం, శ్రమజీవుల కాలనీవాసులు వైజాగ్ చిల్డ్రన్ క్లబ్ ఆధ్వర్యంలో పిల్లలు పేరెంట్స్ కలిసి పర్యావరణం సందర్భంగా పరిసర ప్రాంతాల్లో మొక్కలు నాటారు ఈ సందర్భంగా విసిసి క్లబ్ కే నాగరాణి మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరి పైన ఉందని ప్రతి ఒక్కరు చెట్లను పెంచాలని మన వంతుగా పర్యావరణానికి చెట్లునాటీ భావితరాలకు బహుమతిగ ఇవ్వాలన్నారు ప్రతి ఒక్కరు ఇందులో భాగస్వాములు కావాలని ప్రస్తుత వాతావరణ మార్పులతో ప్రజల అవసరాలకు చెట్ల ప్రాముఖ్యత ఎంతైనా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రామలక్ష్మి ,దేవి, కే నాగరాణి డి వరలక్ష్మి (దేవి) మమతా శ్రీ, ఝాన్సీ, జస్వంత్, సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

స్పీకర్ పై కూన గెలుపు

-కొనసాగిన స్పీకర్ సెంటిమెంట్
-33 వేల పైచిలుక ఓట్లతో గెలుపు

అమదాలవలస, జూన్ 5, మేజర్న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో స్పీకర్ తమ్మినేని సీతారాంపై కూన రవికుమార్ 33 వేల పైచిలుక ఓట్లతో గెలుపొందారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇది ప్రజా విజయం అని కొనియాడారు. తమ పార్టీకి అత్యధిక స్థానాలు అందించి తమకు మరింత బాధ్యత పెంచారని అన్నారు. రాష్ట్ర పునర్నిర్మాణం చంద్రబాబుకే సాధ్యమని ప్రజలను నమ్మకం కలిగిందని అన్నారు. ఆమదాలవలసలో గెలిచిన పార్టీకే రాష్ట్ర పగ్గాలు.ల ఆమదాలవలస నియోజకవర్గంలో ఏ పార్టీ గెలిస్తే అదే పార్టీ రాష్ట్రంలో పగ్గాలు చేపట్టడం ఆనవాయితి. ఈ సార్వత్రిక ఎన్నికల్లో మరోమారు రుజువయింది. ఏదైనాప్పటికీ స్పీకర్గా ఉన్నవ్యక్తి తరువాత జరిగే ఎన్నికల్లో గెలుపొందకపోవడం, ఆముదాలవలసలో ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీ రాష్ట్ర పగ్గాలు చెప్పడం మరో మారు ఈ ఎన్నికలు నిరూపించాయి.

పిడుగు పడి స్లాబ్ ఇల్లు ధ్వంసం

రావికమతం, జూన్ 5, మేజర్న్యూస్: పిడుగు పడి స్లాబ్ ఇల్లు ధ్వంసం అయిన ఘటన మండలంలో గుమ్మాలపాడులో బుధవారం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో గ్రామానికి చెందిన కలగా రామచంద్రరావు ఇంటి పై పిడుగు పడిముందు భాగం ధ్వంసం అయింది. ఈప్రమాదంలో రామచంద్ర ఇంటిలో ఉన్న వారితో పాటు చుట్టుపక్కల ఉన్న వారికి ఎటువంటి ప్రమాదం ఎదురు కాలేదు. మధ్యాహ్నం వరకు అధిక ఉష్ణోగ్రత కారణంగా విల విల లాడిన ప్రజలు ఒక్కసారిగా వాతావరణం మారి ఈదురు గాలులతో కూడిన వర్షం పిడుగులు కూడా పడ్డాయి.

పర్యావరణ పరిరక్షణతోనే ప్రపంచ మనుగడ

బడినుండి పాలంబడికి సిలబస్ డెవలప్మెంట్ సీనియర్ కన్సల్టెంట్ డాక్టర్ డి పారినాయుడు

గరుగుబిల్లి, జూన్ 5, మేజర్న్యూస్: ప్రస్తుత కాలంలో ప్రపంచ వ్యాప్తంగా పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, వాతావరణంలో సంభవిస్తున్న మార్పులు పర్యావరణంలో పెరుగుతున్న కాలుష్యానికి నిదర్శనమని, అందువలన పర్యావరణాన్ని పరిరక్షించే కార్యక్రమాలు ప్రతి ఒక్కరూ చేపట్టాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని డాక్టర్ పారి నాయుడు కోరారు. ప్రకృతిని వినాశనం చేసే ఎటువంటి ప్రక్రియ చేపట్టరాదని, ప్రకృతి వ్యవసాయ విధానాలు ఆచరించడం ద్వారా వాతావరణంలో సమతుల్యత సాధించగలమని ఈ సందర్భంగా తెలిపారు. ప్లాస్టిక్ వాడకాలు పూర్తిగా వదులు కోవాలని, ప్లాస్టిక్ రహిత పాత్రలు, సాధనాలు వాడటం అలవాటు చేసుకోవాలని పిలుపునిచ్చారు. జీవరాశి మనుగడకు అనువుగా వైవిధ్యభరిత పంటలు, మొక్కలు నాటుకోవాలని తెలిపారు, అధిక దిగుబడులు సాధించడం కోసం రసాయన ఎరువులు వాడరాదని కోరారు. వ్యవసాయ జిల్లా ప్రభందకులు పి షణ్ముఖరాజు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి ధ్యేయం కావాలని అన్నారు. ప్రకృతి వ్యవసాయ కార్యక్రమం అమలు చేయడం ద్వారా పర్యావరణ పరిరక్షణ జరుగుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ప్రతిరోజూ సురక్షిత ఆహారం, ఆదాయం అందించే పంటల నమూనా ఏ టి ఎం నమూనాపై ప్రకృతి వ్యవసాయ సిబ్బందికి అవగాహన కల్పించి వారితో కలసి ఏటిఎం పంటల నమూనాను తయారు చేసి విత్తులు వేశారు. ఈకార్యక్ర మంలో జట్టు ట్రస్ట్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రహరాజ్, ఆర్ వై ఎస్ సిలబస్ డెవలప్మెంట్ కన్సల్టెంట్ తుంబలి శివాజీ, ప్రకృతి వ్యవసాయ జిల్లా ఎన్. ఎఫ్. ఏ గొళ్లు అన్నపూర్ణ, గోవింద రావు, మురళీ మోహన్, సునీల్, సన్యాసి రావు, దత్తి వెంకట నాయుడు, స్వామినాయుడు, పోలినాయుడు, నివర్తి ప్రసాద్, ధనుంజయ్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఓట్లేసి గెలిపించిన ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు

అరకులోయ ఎంపీ తనూజారాణి

అరకులోయ, జూన్ 5, మేజర్న్యూస్: 2024 సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక ఓట్లు వేసి ఎంపీగా గెలిపించిన ప్రజలకు అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ.తనూజారాణి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఎస్టీ సామాజిక వర్గానికి రిజర్వు కాబడి ఎంపీ నియోజకవర్గంగా గు ర్తింపు పొందిన అరకులో య పార్లమెంట్ స్థానం నుంచి ఈ ఎన్నికల్లో పోటీ చేసి భారీ మెజార్టీతో ఘనవిజయం సాధించిన ఆమె దినపత్రికలకు ఓ ప్రకటనను బుధవారం విడుదల చేశారు. తనపై నమ్మకంతో, నీతి నిజాయితీతో, అత్యంత విశ్వాసంతో ఆదరించి, ప్రత్యక్షం గా, పరోక్షకంగా ప్రోత్సహించి ఓట్లేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు ఆమె ఆప్రకటనలో పేర్కొన్నారు.ఏ నమ్మకంతో ఓట్లు వేసి విశ్వాసం చూపించారో అదేవిధంగా గిరిజన సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసిన తనపై నమ్మకంతో ప్రజలు ప్రజాస్వామ్య విలువలు పెంచారని, కూటమి సునామిని తట్టుకొని, సవాళ్లను సమర్థవంతంగా ఎదుర్కొని మన విలువలను కాపాడారన్నారు. ప్రజాస్వా మ్యంపై పూర్తి విశ్వాసం కలిగిన తాను సుదీర్ఘకాలం ప్రజా ప్రతినిధిగా సేవలందిం చడానికి అందరికీ అందుబాటులో ఉంటానని ప్రకటనలో ఆమె స్పష్టం చేశారు. ఇతర ప్రాంతాలకు ధీటుగా పార్లమెంట్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయడానికి కృషి చేస్తానన్నారు. తన గెలుపు కోసం రాత్రింబవళ్లు పనిచేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు రుణపడి ఉంటానని ఆమె చెప్పారు. సార్వత్రిక ఎన్నికల్లో తనకు లభించిన 4,77,005 ఓట్లను బట్టి ప్రజల నుంచి అపూర్వ ఆదరణ లభించిందని ఆమె తెలిపారు.50,580 ఓట్ల మెజార్టీతో విజయకేతనం ఎగురవేసినట్టు అరకులోయ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ గుమ్మ.తనూజారాణి పేర్కొన్నారు.

అందరి సమిష్టి కృషితో ఎన్నికలు విజయవంతం

జిల్లా కలెక్టర్ విజయ సునీత

పాడేరు, జూన్ 5, మేజర్న్యూస్: గత కొన్ని రోజులుగా ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి, ఎన్నికల సిబ్బంది అందరూ ఏకత్రాటిపై నడిచి అలుపెరగకుండా విధులు నిర్వర్తించడంతోపాటు అందరూ పరస్పర సహాయ సహకారాలు అందించటంతో అందరి సమన్వయంతో కృషి చేయటం వలన ఎన్నికలు ప్రశాంతంగా, సజావుగా నిర్వహించగలిగామని జిల్లా కలెక్టర్ ఎం విజయ సునీత పేర్కొన్నారు. కౌంటింగ్ పూర్తి ఫలితాల ప్రకటన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ క్రింది స్థాయి నుండి పై స్థాయి వరకు ప్రతి ఒక్కరూ అంకిత భావంతో పని చేశారని తాను కలెక్టర్గా జాయిన్ అయినా అతి తక్కువ సమయంలో ఎటువంటి అవాంతరాలు లేకుండా విజయవంతంగా నిర్వహించగలగామంటే అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నారని కలెక్టర్ అభినందించారు. ముఖ్యంగా రిటర్నింగ్ అధికారులు, అటక అప్పుడు అవసరమైన శిక్షణలో అందిస్తూ చేయటం, జిల్లాలో ఎటు వంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పటిస్తా బందోబస్తు ఏర్పాటు చేయటంలో పోలీస్ శాఖ కృషి ప్రశంసనీయ మన్నారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ బాధ్యతల స్వీకరించిన అతి కొద్ది సమయంలోనే ఎంత పెద్ద టార్గెట్ ఛేధించడం కలెక్టర్ కృషికి నిదర్శనమని, ఆమె దిశా నిర్దేశం, ఎప్పటికప్పుడు ఒక సూచనలు జారీ చేయటం వల్లనే ఎన్నికలు సక్రమంగా విజయ వంతంగా నిర్వహించగలిగామని కలెక్టర్ ను అభినందించారు.

పర్యావరణ పరిరక్షణపై విద్యార్థుల్లో చైతన్యం రావాలి

డీ ఈ ఓ వెంకట లక్ష్మమ్మ

పరవాడ, జూన్ 5, మేజర్న్యూస్: పర్యావరణ పరిరక్షణ బాధ్యత విద్యార్థులు తీసుకోవాలని అనకాపల్లి జిల్లా విద్యాశాఖాధికారి ఏం. వెంకట లక్ష్మమ్మ అన్నారు. మండలం లో గల వాడ చీపురుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎకో క్లబ్ మిషన్ లైఫ్ కార్యక్రమంలో భాగంగా ప్లాస్టిక్ నిషేధం, పర్యావరణం పై అవగాహనా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణంపై విద్యార్థులు ప్రతిజ్ఞ చేయడం ఎంత ముఖ్యమో వారిని ఆచరించడం అంతే ముఖ్యం అన్నారు. విద్యార్థులు తల్లి దండ్రుల్లో అవగాహన కల్పించాలన్నారు. భూమి, నీరు, పర్యావరణ పరిరక్షణ అంశాలపై విద్యార్థులు చైతన్యవంతులు కావాలన్నారు. సర్వశిక్షా అభియాన్, జిల్లా విద్యా శాఖ, ఏపి ఎన్జీసీ సంయుక్తంగా నిర్వహించిన కార్యక్రమంలో ముందుగా మొక్కలు నాటారు. తరువాత మానవహారంగా ఏర్పడి పర్యావరణ ప్రతిజ్ఞ చేసారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎస్ఏ సిఎంఓ బి.శకుంతల, పరవాడ ఎమ్ ఈ ఓ దివాకర రావు, ఏపి ఎన్జీసీ జిల్లా కో ఆర్డినేటర్ శిస్తు ఖగేశ్వర రావు , హైస్కూల్ హెచ్.ఎం పందిరి కనకేశ్వర రావు, క్లస్టర్ కో ఆర్డినేటర్ బీ.అన్నాజీరావు, ఉపాధ్యాయులు శ్యాంసుందర్, బి.ఎస్. నాయుడు, పాత్రుడు, కూర్మారావు, అప్పలనాయుడు, ఎస్.ఎన్.రెడ్డి, అప్పల రాజు, ఇందిరా, వరలక్ష్మి, ఉమా, సౌజన్య, పుణ్యవతి తదితరులు పాల్గొన్నారు.

జోష్ లో లోకం మాధవి.. అంతర్ మదనంలో వైకాపా

పూసపాటిరేగ, జూన్ 5, మేజర్న్యూస్: నెల్లిమర్ల నియోజకవర్గం లో తాజాగా వెలువడిన అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు జనసేన, తెదేపా, భాజాపా తరుపున కూటమి అభ్యర్థిగా గెలుపొందిన లోకం మాధవి అత్యధిక మెజార్టీతో విజేతగా నిలవగా, వైకాపా తరపున పోటీ చేసి ఘోర పరాజయం చెందిన బడ్డుకొండ అప్పలనాయుడు ఓటమిపై అంతర్ మదనం నెలకొంది. 1983 నుంచి తాజాగా జరిగిన ఎన్నికల వరకు ఇంత భారీగా విజయం సాధించిన లోకం మాధవి నెల్లిమర్ల రాజకీయ చరిత్రలోనే ఇంత భార్య మెజార్టీ సాధించడం పై కూటమి పార్టీ నాయకుల్లో ఆనందోత్సవాలు వ్యక్తం అవుతున్నాయి. నియోజకవర్గంలో గత ఎన్నికలను గుర్తు చేసుకుంటే 2 వేల మెజార్టీకి మించి ఆదిక్యం ఉండేది కాదు.గత 2019లో మాత్రం తెదేపా తరుపున పోటీ చేసిన నారాయణస్వామి నాయుడును 29 వేల మెజార్టీతో వైకాపా తరుపున పోటీ చేసిన బడ్డు కొండ అప్పలనాయుడు ఆదిక్యం సాధించారు. అయితే తాజాగా జరిగిన ఎన్నికల ఫలితాల్లో బడ్డుకొండ గత ఎన్నికల్లో సాధించిన ఆధిక్యతను, అయితే బడ్డుకొండ అప్పలనాయుడు పై కూటమి తరుపున పోటీ చేసిన జనసేన నాయకురాలు లోకం మాధవి 39,712 అత్యధిక మెజార్టీ సాధించి నియోజకవర్గ చరిత్రనే తిరగరాసినట్లు అయింది. ఇంత మెజార్టీ సాధించిన కూటమి నాయకులలో ఆనందోత్సవాలు వ్యక్తమై బాణా సంచా లతో సంబరాలు చేసుకుంటుండగా, వైకాపాలో మాత్రం ఇంత భారీ వాటమకే కారణాలు ఆ పార్టీ నాయకుల్లో అంతు పట్టడం లేదు.ఇన్ని సంక్షేమ పథకాలు జగన్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భారీవాటిని గల కారణాలపై చిక్కు ప్రశ్నగా వైకాపా నాయకుల్లో వ్యక్తం అవుతుంది. భారీ ఓటమిపై వైకాపా నాయకుల్లో అంతర్మాధనం వ్యక్తమవుగా, జనసేన తరపున గెలుపొందిన లోకం మాధవి సంబరాల్లో మునిగి తేలుతున్నారు. గెలుపొందిన లోకం మాధవ్ కి జనసేన నాయకులతో పాటు,తెదేపా, భాజాప శ్రేణులు గజమాలతో శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

లక్కవరపుకోట, జూన్ 5, మేజర్న్యూస్ :మండలం లో బుధవారం ప్రపంచపర్యావరణ దినోత్సవాన్నీ ఘనంగా నిర్వహించారు మండల విద్యాశాఖాధికారి సి ఎచ్ కూర్మారావు అధ్వర్యం లో పర్యావరణ పరిరక్షణ పై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు గాను గ్రామం లో ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఎం ఈ ఓ మాట్లాడుతూ ప్రపంచం లో పర్యావరణ కాలుష్యం రోజు రోజు కు పెరిగి పోవడం వలన ప్రకృతి రక్షణ పై ప్రజలు ప్రత్యేక ద్రుష్టి పెట్టక పోవడం తో ప్రకృతి వైపరీత్యాలు బారిన పడి అనేక ఇబ్బందులకు గురి అవుతున్నామని ప్రకృతి ని కాపాడి పర్యావరణ పరిరక్షణ చేయాలనే ఉద్దేశ్యం తో ఐక్యరాజ్య సమితి నడుంబిగించింది అని దీనిలో 150 దేశాలు పాల్గొని పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాయని అప్పటి నుంచి ప్రతి ఏడాది జూన్ 5 ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని జర్పుకుంటున్నాము అని చెట్లను ఎక్కువుగా పెంచి ప్లాస్టిక్ వాడకం తగ్గించడం పొగరహిత వాహనాలు వాడటం ద్వారా గాలి నీరు భూమి కాలుష్యాన్ని తగ్గించవచ్చని పర్యావరణం బాగుంటేనే మనం ఆరోగ్యాంగా జీవించగలమనే కనుక పర్యావరణ రక్షణ లో అందరూ భాగస్యాములు కావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుల విద్యార్థీ నీలు సిబ్బంది పాల్గొన్నారు.

నీట్ 2024 ఫలితాలలో శశి ప్రభంజనం

తగరపువలస, జూన్ 5, మేజర్న్యూస్: నీట్ 2024 ఫలితాలలో శశి విద్యార్థులు వివిధ కేటగిరిలో అత్యుత్తమ ర్యాంకులు సాధించారు. ఎమ్. డి.ఎస్. ఫణి కుమార్ 700 మార్కులు (ఆల్ ఇండియా 181 ర్యాంకు) బి. శ్రీవల్లీ (ఆల్ ఇండియా 186 ర్యాంకు) పి. అంజలి జాయ్ 1523 ర్యాంక్ కె. షణ్ముఖ శ్రీ సాయి 3270 ర్యాంక్ తో పాటు 600కు పైన 22 మంది 550 పైన 40 మంది 500 మార్కులు పైన 50 మంది విద్యార్థులు సాధించారని ఆయన తెలిపారు. శశి విద్యాసంస్థల ఛైర్మెన్ బూరుగుపల్లి గోపాలకృష్ణ, వైస్ ఛైర్మెన్ మేకా నరేంద్ర కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మేకా క్రాంతి సుధ అభినందనలు తెలిపారు.

మినుములురు పిహెచ్సితో పాటు సబ్ సెంటర్స్

సందర్శించిన జిల్లా వైద్య శాఖాధికారి

పాడేరు, జూన్ 5, మేజర్ న్యూస్: పాడేరుమం డలం, మినుములూరు ప్రాదమిక అరోగ్య కేంద్రాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ జమల్ భాషా బుధవారం సందర్శించి రికార్డులని క్షుణంగా పరిశీలించారు.మాత శిశు మరణాలు సంభవించాకుండ చూ డాలనీ వైద్యదికారి డాక్టర్ గోపాల కృష్ణకు ఆదేశించారు. అక్కడ నుంచి పి హెచ్ సి హెడ్ క్వార్టర్స్ సబ్ సెంటర్ లో జరుగుతున్న జాతీయ వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమంలో పాల్గొనీ గర్భిణీ, బాలింతలకు సీజనల్ లొ వచ్చే వ్యాధుల పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలి సూచించారు. అనంతరం గత నెలలో మలేరియా పాజిటివ్ కేసులు నమోదైన వనుగుపల్లి పంచాయితీ శివారు ప్రాంతమైన పిటిజి గ్రామమైన చింతగున్నలు సందర్శించి మలేరియా పాజిటివ్ కేసులు నమోదైన బాధితులతో మాట్లడుతూ వైద్య సిబ్బంది ఇచ్చిన మందులను సజావుగా క్రమం తప్పకుండా వేసుకొని రావాలని సూచించారు. అప్పటికప్పుడే గ్రామాల్లో వైద్య శిబిరం ఏర్పాటు చేసి అనేక మందికి వైద్య పరీక్షలు నిర్వహించి వారికీ మందులు అందజేశారు. ఎపిడమిక్ సీజన్ లో వచ్చే మలేరియా, డెంగ్యూ, పచ్చ కామెర్లు , టైపాడ్ వంటి వాటిని ధైర్యంగా ఎదుర్కొంటూ సకాలంలో మందులు తీసుకోవాలని గిరిజనులకు సూచించారు. ముఖ్యంగా వేడినీరు తాగాలని సూచించారు. ఈ కార్యక్రమానికి పి హెచ్ సి వైద్య సిబ్బంది బి. ఎలిష, సింహాచలం, ఆశ కార్యకర్తలు పాల్గొని ఇంటింటికీ వెళ్లి పీవర్స్ సర్వే చేశారు. దోమతెరలు వాడాలని, ఇంటి పరిసరల్లో శుభ్రంగా ఉంచుకోవాలి అందరికి చైతన్య పరిచారు.

పర్యావరణాన్ని కాపాడండి..

ఆనందపురం, జూన్ 5, మేజర్న్యూస్: ఎన్ఎస్ ఆర్ ఐ టి యూనిట్, ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతు పర్యావరణాన్ని పరిరక్షించాల్సిన భాధ్యత అందరిపై ఉంది అని దాని అవసరాన్ని మరియు భవిష్యత్తులో జరిగే పరిణామాలను వివరించెను. ఈ సందర్భంగా కళాశాల ఆవరణలో మొక్కలు నాటి కళాశాల ఆవరణలో ప్లాస్టిక్ వేస్ట్ ని తొలగించటం జరిగింది. ఈ కార్యక్రమం లో కళాశాల యాజమాన్యం, శంభు ప్రసాద్(ప్రిన్సిపల్), ఇతర విభాగధిపతులు, హరగోపాల్మరియు, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు

తెర్లాం, జూన్ 5, మేజర్న్యూస్: వేసవి విజ్ఞాన శిబిరం లో భాగంగా బుధవారం స్థానిక గ్రంథాలయంలో డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పిల్లలకు డ్రాయింగ్ పోటీలు తో పాటు ఖో ఖో పోటీలు కూడా ఏర్పాటు చేశారు. డ్రాయింగ్ గ్రాఫ్స్ పుస్తకాలను దత్తీ సత్యనారాయణ వితరణ చేశారు. అలాగే పిల్లల్లో ఉల్లాసం ఉత్సాహం ఉత్తేజం కలిగించడానికి జెడ్ పి హైస్కూల్ ఉపాధ్యాయులు కె. విసు కొన్ని హాస్య కథలు పొడుపు కథలు బేతాళ కథలు కుందేలు తోడేలు వంటి కథలు ద్వారా పిల్లలను ఉత్తేజ పరీచారు. కార్య క్రమంలో వారితో పాటు పిల్లలు పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

చెట్లులను పెంచుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం

పెదబయలు, జూన్ 5, మేజర్న్యూస్: ప్రతి ఒక్కరూ చెట్లను పెంచాలి పర్యావరణాన్ని కాపాడాలి నినాదాంతో పెదబయలు అటవీ శాఖ రేంజ్ అధికారులు ఆధ్వర్యంలో మండల కేంద్రంలో వనమహోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జి సిసి మేనేజర్ వి గాసి, ఎస్ఐ మనోజ్ కుమార్, వైద్యాధికారి నిఖిల్, చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టారు ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారి కె వి రాజేశ్వరరావు, అటవీ శాఖ విస్తరణాధికారి సుజన శ్రీ, బీట్ అధికారులు అనూష ,నీలకంఠం, హెల్త్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

మొక్కలు నాటండి పర్యావరణ కాపాడండి

రావికమతం, జూన్ 5, మేజర్న్యూస్: పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలనిటి. అర్జాపురం గ్రామానికి చెందిన గుంటూరు రామారావు పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా బుధవారం అర్జాపు రం పాఠశాల ఆవరణలో వివిధ రకాల ఔషధ మొక్కలు నాటారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యత లోపిస్తే మానవ మనుగడ అసాధ్యమన్నారు . ఈ కారణంగా ప్రతి ఒక్కరు ఇంటి ఆవరణ,పెరడు చెరువు గట్లు, ప్రభుత్వ కార్యాలయాలు లో మొక్కలు వాటిని సంరక్షించాలని కోరారు.